సంపాదకీయం
సగటు పాఠకుడి కోసం ...
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

16-07-2025, బుధవారం

## పంచాయతీ ఎన్నికల నిర్వహణపై కలెక్టర్లకు ఇసి ఆదేశాలు




**హైదరాబాద్, జూలై16 :** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ప్రారంభం మొదలైంది. గత సంవత్సర కాలంగా పల్లెల్లో సర్పంచులు లేక పోవడంతో ప్రత్యేక అధికారులతో గ్రామాలపరిపాలన కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఎప్పుడెప్పుడు పంచాయితీ ఎన్నికలు వస్తాయాని ఆశావాహులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం మొదట ఎంపిటిసి ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఈ మేరకు అధికారులకు ప్రభుత్వం సూచనలు కూడా చేసింది. ఎంపిటిసిల ఎన్ని కల తర్వాత సర్పంచ్ ఎన్నికల నిర్వహణ ఉండటం తో అధికారులు విధంగా ముందుకు సాగుతున్నారు. కలెక్టర్లకు ఎన్నికల సంఘం ఆదేశం ఈ మేరకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పోలింగ్ సిబ్బంది డేటాను సిద్ధం చేయాలని కలెక్టర్లకు ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో నమోదైన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులు, ఇతర మండల, పంచాయితీ లతోపాటు వార్డులసంఖ్య ఆధారంగా పూర్తి వివరాలతో అందుబాటులో ఉండాలని కలెక్టర్లకు ఎన్నికల సంఘం ఆదేశిం సిబ్బంది వివరాలను మరోసారి పరిశీలించాలని ఈ సందర్భంగా ఈసి సూచించినట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రంలోని జిల్లా, రెవెన్యూ, డివిజన్, ఈ ఆదేశాలతో త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలచేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది .

# నేడు ఢిల్లీలోనే తెలుగు రాష్ట్రాల సీఎంలు భేటీ ?



తెలుగు రాష్ట్రాల్లో కీలకమైన పోలవరంబనకచర్ల వివాదంపై ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి ఇవాళ ఢిల్లీలో భేటీ అయ్యే అవకాశముంది. ఈ రోజు మధ్యాహ్నం 2 : 30 గంటలకు శ్రమశక్తి భవన్ వేదికగా కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో సమావేశం జరగనుంది. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రస్తుతం ఢిల్లీలోనే ఉండటంతో సమావేశం జరిగే అవకాశం బలంగా కనిపిస్తోంది.

# రాష్ట్రంలో 5,774 ఎంపిటిసి స్థానాలు: లెక్క తేల్చిన అధికారులు




**హైదరాబాద్, జూలై16 :** రాష్ట్రంలో ఎంపిటిసి స్థానాల లెక్క తేలింది. మొత్తంగా 5,774 స్థానాలు ఉన్నట్టు పంచాయతీరాజ్ శాఖ ఖరారు చేసింది. ఈనెల 12తో ఎంపిటిసి స్థానాల పునర్విభజన పూర్తయింది. దీంతో స్థానాలపై స్పష్టత వచ్చింది. గత మార్చిలో 5,817 ఎంపిటిసి స్థానాలు ఉండగా.. ప్రస్తుతం ఆ సంఖ్య 5,774కు తగ్గింది. కొత్తగా ఏర్పాటైన మున్సి పాలిటీలు, కార్పొరేషన్లలో పలు గ్రామాలు విలీనం కావడం, ఓఆర్ఆర్లోని గ్రామాలను సమీప మున్సిపాలిటీల్లో విలీనం వేయడమే ఇందుకు కారణం కొన్ని మండలాల్లో జనాభా ప్రకారం రెండు, మూడు ఎంపిటిసి స్థానాలే ఉండటంతో ప్రభుత్వం చట్ట సవరణ చేసింది. ఒక మండలంలో కనీసం ఐదు ఎంపీటీసీల స్థానాలు ఉండే విధంగా మార్పులు వేసింది. వాస్తవానికి ఒక ఎంపిటిసి స్థానానికి 3,500 జనాభా ఉండాలి. >> 2

# అత్యున్నత ప్రమాణాలతో పారదర్శకంగా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

**విజయవాడ, జూలై16 :** ఉపాధ్యాయుల సహకారంతో ప్రభుత్వ పాఠ శాలల్లో ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థి అభ్యసన సామర్థ్యాల పెంపునకు గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్(ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమం చేపట్టాలని



విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, ఇంటర్మీడియట్ విద్య ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. స్కూల్ ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ ద్వారా ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అసెంబ్లీలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించిన విధంగా గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమ వివరాలను తెలియజేశారు. ఉపాధ్యాయులను ప్రేరేపించడం ఈ సందర్భంగా మంత్రిలోకేష్ మాట్లాడుతూ, విద్యార్థి ప్రాథమిక స్థాయిలోనే గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. ఇటీవల విడుదల చేసిన పరాక్ సర్వేలో జిల్లా స్థాయి ర్యాంకులను, రాష్ట్రస్థాయి ర్యాంకులను మెరుగుపర్చేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అకడమిక్ ఫోరమ్ లను బలోపేతం చేసి, ఉపాధ్యాయులను ప్రేరేపించడం ద్వారా అభ్యసన ఫలితాలు మెరుగుపర్చాలని సూచించారు. అత్యున్నత ప్రమాణాలతో పారదర్శకంగా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపి సెప్టెంబర్ 52 ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికను అత్యున్నత ప్రమాణాలతో పారదర్శకంగా చేపట్టాలి. నిపుణులను భాగస్వామ్యం ప్రతి హైస్కూల్ కి ఇంటర్నెట్ సదుపాయం కల్పించడంతో పాటు కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుచేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ను పునర్ వ్యవస్థీకరించి నిపుణులను భాగస్వామ్యం చేయాలని, త్వరలోనే బోర్డ్ మీటింగ్ నిర్వహించాలని ఆదేశించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సమర్థవంతంగా స్టెమ్ యాక్టివిటీస్ చేపట్టాలని ఆదేశించారు. హైస్కూల్ ప్లస్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు రాష్ట్రంలో హైస్కూల్ ప్లస్ ల పనితీరుపై సమగ్రంగా చర్చించారు. హైస్కూల్ ప్లస్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె ప్రభుత్వం స్పందించాలి

**విజయవాడ, జూలై16 :** జీతాల పెంపు, సంక్షేమ పథకాల అమలు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం మూడు రోజులుగా సమ్మె చేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు సిపిఎం రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాము అధికారంలోకి వస్తే 25 వేల రూపాయల జీతం ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానం చేయాలని ఈ ప్రకటనలో కోరారు. ఇంజనీరింగ్ కార్మికులు కోరుతున్న విధంగా జిఓ నెంబరు 26 ప్రకారం జీతాలు పెంచి చెల్లించాలని సూచించారు. ఇంజనీరింగ్ కార్మికుల నైపుణ్యానికి అనుగుణంగా జీతాలు చెల్లించకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని, నిత్యావసర సరుకుల ధరలు కరెంటు ఛార్జీలు తదితర భారాలు అమలు గడుపుతున్నాయని తెలిపారు. తీవ్ర అసంతృప్తి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తల్లికి వందనం పథకం అమలు కోసం జారీచేసిన 26వ నెంబరు జిఓలో ఆదాయ పరిమితిని రూ.25 వేలకు పెంచకుండా, ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయకుండా పారిశుధ్య కార్మికులను, నిరుద్యోగులను మోసం చేశారని పేర్కొన్నారు. గత సంవత్సరం మున్సిపల్ కార్మికులు నిర్వహించిన 17 రోజుల పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీలను మోయలేక కుటుంబాలు అర్ధాకలితో అమలు చేయకపోవడంతో కార్మికులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెబాట పట్టాల్సి వచ్చిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధపెట్టి మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## సాహితీ, సాంస్కృతిక రంగాల్లో యువతను ప్రోత్సహించాలి : గుత్తా సుఖేందర్‌రెడ్డి




**హైదరాబాద్ (నాంపల్లి) :** తెలుగు భాషా, సంస్కృతి పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటు చేసిన తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయేటా ప్రతిభావంతులకు, మేధావులకు, వివిధరంగాల్లో నిష్ణాతులకు పురస్కారాలు ఇవ్వడమే కాకుండా సాహిత్య సాంస్కృతిక రంగాల్లో అభిరుచి, ఆసక్తిగత యువతను గుర్తించి వారిలోని సృజనాత్మకశక్తిని పెంపొందించి ప్రోత్సహించే కీలక బాధ్యతను విశ్వవిద్యాలయం దిశగా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచించారు. విశ్వవిద్యాలయ నాంపల్లి ప్రాంగణంలోని నందమూరి తారక రామారావు పోషించాలని, కళావేదికలో సాయంత్రం విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యా నంద రావు సభాధ్యక్షతన జరిగిన 2023 ప్రతిభా పురస్కారాల ప్రదానోత్స వానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుత్తా సుఖేందర్‌రెడ్డి విశిష్ట అతిథులుగా సింగరేణి కాలరీస్ సీఎండి ఎం.బలరామ్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, విస్తరణ సేవావిభాగం అదనపు సంచాలకుడు రింగు రామ మూర్తితో కలిసి వివిధరంగాల్లో విశేష సేవలందించిన 12మంది ప్రముఖులు ఎలనాగు (కవిత్వం), డా. ప్రభల జానకి (విమర్శ), ఆచార్య ఆర్. లక్ష్మీ రెడ్డి లేఖనం), ఎ. సంపత్రెడ్డి (శిల్పం), పేరిణి రమేష్ లాల్ (నృత్యం), బి. హరి ప్రియ (సంగీతం), కాసుల ప్రతాపరెడ్డి (పత్రికా రంగం), గుమ్మడి గోపాలకృష్ణ (నాటకరంగం), కడకంచి పాపయ్య (జానపద రంగం), ధూళిపాళ మహ దేవమణి (అవధానం), ఆచార్య కె.మలయవాసిని (ఉత్తమ రచయిత్రి), డా.శాంతినారాయణ (నవల/కథ)లను మనంగా సత్కరించి ప్రతిభా పురస్కారంతోపాటు 20,116 రూపాయల నగదు, శాలువ, అభినందనపత్రాన్ని అందజేసి వారి సేవలను ప్రశంసించి శుభాభినందనలు తెలిపి ప్రసంగించారు. మాతృభాష తెలుగును కాపాడుకునే బాధ్యత.. మన మాతృభాష తెలుగును కాపాడుకునే బాధ్యతను హర్షణీయమని ఎం.బలరామ్ అన్నారు.

# 21న ప్రైవేట్ కాలేజీల బంద్ కు పిలుపు

**ఆంధ్రప్రదేశ్‌లో, జూలై16 :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేట్ డిగ్రీ కాలేజీల మేనేజ్మెంట్ అసోసియేషన్ విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నెల 21న రాష్ట్ర వ్యాప్తంగా బంద్ జరగనుంది. డిగ్రీ విద్యలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో ఈ నిర్ణయం తీసుకున్నట్టు అసోసియేషన్ ప్రకటించింది. ప్రభుత్వం నిస్సహకార వైఖరి కొనసాగిస్తోందని, అధికారులు స్పందించకపోవడంపై అసంతృప్తి వ్యక్తమైంది. మంత్రితో చర్చలు ఫలితం లేకుండా పోయినవని ఆరోపణ ఈ ఏడాది ఫిబ్రవరిలో అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి లోకేశ్‌ను కలిసి డిగ్రీ విద్యలో ఎదురవుతున్న సమస్యలపై చర్చించారని తెలిపారు. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఇప్పటికీ అమలు కాలేదని అసోసియేషన్ వాపోయింది. ఐదు నెలలు గడిచినా అధికారులు స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. దీనివల్ల కాలేజీల నిర్వహణలో తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయని వారు వెల్లడించారు. అడ్మిషన్ల ప్రక్రియ ఇప్పటికీ ప్రారంభం కానందుపై ఆవేదన ఇంటర్ ఫలితాలు వెలువడి ఆవేదన ఇంటర్ ఫలితాలు వెలువడిన రెండు నెలలు గడిచినా ఇప్పటికీ ప్రైవేట్ డిగ్రీ కా లేజీల్లో అడ్మిషన్ ప్రక్రియ మొదలు కాకపోవడంపై అసోసియేషన్ తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేసింది. విద్యార్థుల భవిష్యత్‌కు ఇది ప్రమాదకరమని, ప్రభుత్వం తక్షణమే చొరవ చూపి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరిం చకపోతే తదుపరి చర్యల్ని ప్రకటించాల్సి వస్తుందని హెచ్చరించారు.





## పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

**విజయవాడ, జూలై16 :** రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని, విస్తృత ప్రచారం కల్పించి మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అధికారులకు సూచించారు. వెలగపూడి సెక్రటేరియట్ రెండవ బ్లాక్ లోని తన పేషిలో ఈ మేరకు రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులతో మంత్రి కందుల దుర్గేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత పర్యాటక ప్రాజెక్టుల స్థితిగతులు, కొత్త ప్రాజెక్టులకు డీపీఆర్ ల తయారీ, క్యారవాన్, హోమ్ స్టే పాలసీ విధివిధానాలు, ఇతర రాష్ట్రాల్లో ప్రచారం, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే నిధులు, రీజినల్ సమ్మిట్‌లు, శాఖాపరమైన సమావేశాలు, ఇటీవల కుదుర్చుకున్న ఎంవోయూలు, క్షేత్ర స్థాయి పర్యటనల షెడ్యూల్ తదితర అంశాలపై మంత్రి దుర్గేష్ అధికారులతో చర్చించారు. ప్రచారం కల్పించాల్సి న ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏపీలో 25 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులు, 50వేల గదుల ఏర్పాటు లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు.



# 2 శాతమున్న ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లా?

**సిరిసిల్ల :** బిసిల రిజర్వేషన్ల అమలుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలు వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని మండి పడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు పేరుతో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం దుర్మార్గమన్నారు. ముస్లింలను బీసీ రిజర్వేషన్ల జాబితా నుండి తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. తక్షణమే బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించి 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీలకే దక్కేలా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేస్తామంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం 12 శాతమున్న ముస్లింలకు మాత్రం వందకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమవడం దుర్మార్గమన్నారు. రెండు రాష్ట్రాల సీఎంలతో సమావేశం ఏర్పాటు బనకచర్ల విషయంలో కేంద్రం రెండు రాష్ట్రాల సీఎంలతో సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ వాదనను బలంగా విన్పించాలని కోరారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన బండి సంజయ్ విలేకరులతో మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ >> 2

# 2 శాతమున్న ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లా?

>> నియోజకవర్గ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజ కవర్గంలో ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే టెన్త్ విద్యార్థులందరికీ సైకిళ్లను అందజేస్తున్నామని 20 వేలకు పైగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంపై కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల ముఖ్య మంత్రులతో సమావేశం కాబోతుందన ఈ నేపథ్యంలో బలంగా విన్పించాలని అయన కోరారు. కేంద్రానికి అన్ని రాష్ట్రాలూ సమానమేనని ఏ రాష్ట్రానికి అన్యాయం చేయదని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలు వెనుక పెద్ద కుట్ర రాష్ట్ర వాదనను సీఎంల మీటింగ్ లో రేవంత్ రెడ్డి గట్టిగా విన్పించాలన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలు వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ప్రభుత్వం వాస్తవాలను కప్పి పుచ్చే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అదనంగా ఇస్తున్న రిజర్వేషన్లు 5 శాతమేనని దీనివల్ల బీసీలకు తీవ్ర అన్యాయం తెలంగాణ వాదనను తెలంగాణలో కాంగ్రెస్ కుట్రలు ప్రజలకు వివరిస్తా బిసి జాబితా నుంచి ముస్లింలను తీసేస్తేనే మద్దతు బిసిలకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమిస్తాం కేంద్రమంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్లు జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు మాత్రం తీవ్రమైన అన్యాయం అట్లాగే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలవుతున్నాయని అందులో ముస్లింలు లబ్ది పొందుతుండగా రాష్ట్రంలో 12 శాతం మంది ముస్లింలు ఉంటే.. కాంగ్రెస్ 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా ముస్లింలకు ఇకపై వందకు వంద శాతం రిజర్వేషన్లు పొందబోతున్నారని తెలిపారు. బీసీలకు మాత్రం తీవ్రమైన అన్యాయం జరుగుతుందని మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం అయినా ఆర్డినెన్స్ తీసుకు వస్తామని చెప్పడం దుర్మార్గమని ఆరోపించారు. తక్షణమే బీసీ రిజర్వేషన్ల జాబితా నుండి ముస్లింలను తొలగించాలని కేంద్ర సహాయ మంత్రి సంజయ్ డిమాండ్ చేశారు. 42కు 42 శాతం రిజరే షన్ల ను బీసీలకు అమలు చేస్తానంటే కేంద్రాన్ని ఒప్పిం చి ఆమోదం తెలిపే బాధ్యతను మేం తీసుకుంటామని లేనిపక్షంలో ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కాంగ్రెస్కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంఎల్సీ అంజిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కు జగన్ వార్నింగ్

**ఆంధ్రప్రదేశ్ లో, జూలై16 :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబుకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల కోసం తాము చేసే పోరాటానికి ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ప్రజల శ్రేయస్సు కోసం తమ ఆందోళనలు, కార్యక్రమాలు ఆగవని తేల్చి చెప్పారు. తప్పుడు కేసులు పెడితే భయపడే వాళ్లం కాదు. ప్రజల తరఫున పోరాటం మేము కొనసాగిస్తాం" అని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన జగన్ వైసీపీ అధినేత జగన్ మాట్లాడుతూ, చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయ భూములను బలవంతంగా చేజిక్కించుకునేందుకు చూస్తోందని ఆరోపించారు. కరేడు ప్రాంతంలోని రైతులపై ఒత్తిడి తెచ్చి భూములను హరివేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఇది ప్రజల హక్కులపై కుట్రగా అభివర్ణిస్తూ, తమ పార్టీ ప్రజల పక్షాన నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఇండోసోల్ బాధితులకు అండగా ఉంటామని హామీ ఇండోసోల్ ప్రాజెక్టు కారణంగా నష్టపోయిన రైతులు, కుటుంబాలకు తాము అండగా నిలబడతామని జగన్ తెలిపారు. వారి సమస్యలను అధికారులకు స్పష్టంగా తెలియజేసి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలు తీరేలా వైసీపీ ప్రభుత్వాన్ని తిరిగి ఏర్పాటు చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని విశ్వాసం వ్యక్తం చేశారు.

# కేసీఆర్ తో హరీశ రావు భేటీ..!



**తెలంగాణ రాజకీయాల్లో** మరో కీలక పరిణామంగా, పార్టీ అధినేత కేసీఆర్‌తో సీనియర్ నేత హరీశ్ రావు భేటీ అయ్యారు. ఈ భేటీ ప్రాధాన్యతను సంప్రదించగా, ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తున్న బనకచర్ల ప్రాజెక్టు అంశంపై ప్రధానంగా చర్చించారని సమాచారం. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ హక్కులను కాపాడేలా ప్రత్యక్ష పోరాటానికి సిద్ధంగా ఉండాలని నేతలు భావిస్తున్నారు. ప్రత్యక్ష పోరాటానికి వ్యూహ రచన బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణకు అన్యాయంగా భావిస్తున్న, దీన్ని సమర్థంగా ఎదిరించేందుకు వ్యూహాలు సిద్ధం చేస్తోంది. కేసీఆర్, హరీశ్ రావు కలిసి కేంద్రాన్ని, ఇతర రాజకీయ పక్షాలను ఒప్పించేలా, ప్రాజెక్టును అడ్డుకునే చర్యలు చేపట్టే అవకాశముందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రజల మద్దతుతో ఉద్యమం చేపట్టే అంశంపై కూడా ఈ ఉద్యమం చేపట్టే అంశంపై కూడా సమావేశంలో చర్చ జరిగిందని తెలుస్తోంది. కేంద్రాన్ని ఒప్పించేందుకు తెలంగాణ ప్రయ త్నాలు ఇటీవల ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రితో తెలుగు రాష్ట్రాల సీఎంలు సమావేశమయ్యే అవ కాశం ఉంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బన కచర్ల ప్రాజెక్టును కేంద్రం ఎజెండా నుంచి తొలగించాలని ఇప్పటికే డిమాండ్ చేశారు. ఇదే సమ యంలో కూడా ఉద్యమ బాట పట్టాలని భావించడమే ఈ భేటీకి ప్రాధాన్యత కల్పిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ అంశం రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తుందని అంచనా.

# వరల్డ్ ఫుడ్ ఇండియా భాగస్వామిగా ఏపీ

**ఆంధ్రప్రదేశ్‌లో, జూలై16 :** కేంద్ర పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఈ ఏడాది సెప్టెంబర్ 25 నుంచి 28 వరకు న్యూఢిల్లీలో భారత్ మండపం లో భారీ ఈవెంట్ నిర్వహించనుంది. వరల్డ్ ఫుడ్ ఇండియా2025 పేరుతో జరగనున్న ఈ అంతర్జాతీయ ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కీలక భాగస్వామిగా పాల్గొంటుంది. ఈ ప్రదర్శనలో పాల్గొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేస్తూ, ఏపీ కూడా ఈ వేదికపై తన ప్రత్యేకతను చాటాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ ఆధారిత శ్రేణులను ప్రపంచానికి చూపించేందుకు ఇదొక అరుదైన అవకాశంగా భావిస్తున్నారు. విశిష్టతల ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తి ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0, ముడి పదార్థాల లభ్యత, నైపుణ్యం గల మానవ వనరులు, మౌలిక సదుపాయాల వివరాలు ప్రదర్శించనుంది. రాష్ట్రానికి ఉన్న వ్యవసాయ వనరుల ప్రభావాన్ని, పరిశ్రమలకు దోహదపడే అంశాలను ఈ వేదికపై ఆవిష్కరించనుంది. దీని ద్వారా పెట్టుబడుల ఆకర్షణకు అవకాశాలు మెండుగా ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీకి నోడల్ బాధ్యత ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు, నిర్వహణ బాధ్యతలను ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీకి అప్పగించారు. రాష్ట్ర ప్రభుత్వం దీనికి రూ.1.271 కోట్ల బడ్జెట్‌ను మంజూరు చేసింది. ఈ నిధులను వినియోగిస్తూ రాష్ట్రం తరపున లు, ప్రొడక్ట్ డెమోస్, ప్రెజెంటేషన్లు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ వేదికపై ఏపీకు అవకాశాల వేదిక వరల్డ్ ఫుడ్ ఇండియా2025 వేదికలో పాల్గొనడం ద్వారా ఏపీకి అంతర్జాతీయ కంపెనీలు, పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించే అవకాశం ఉంది. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఉన్న అవకాశాలను ప్రపంచం ముందుంచే ఈ వేదికలో రాష్ట్రం తన ప్రత్యేకతను చాటుకునే దిశగా అడుగులు వేస్తోంది.




# రాష్ట్రంలో 5,774 ఎంపిటిసి స్థానాలు : లెక్క తేల్చిన అధికారులు

>> ఎంపిపి వైస్ఎంపీపీలకు ఇద్దరు ఎంపిటిసి కావాలి. వారిని ఎన్నుకోవడానికి, వారు వేదిక మీద కూర్చుంటే సమావేశానికి హాజరుకావడానికి కనీసం మరో ఎంపిటిసి అయినా ఉండాలి. కానీ పలు గ్రామాల్లో ఆ పరిస్థితులు లేకపోవడంతో ప్రతి మండలంలో కనీసం ఐదుగురు ఎంపిటిసిలు ఉండే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దీంతో అనేక మండలాల్లో ఐదు ఎంపిటిసిల స్థానాలు ఏర్పడ్డాయి, రాష్ట్రంలో గతమార్చి తర్వాత కొత్తగా మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పడటంతో సమీప గ్రామాలను అందులో కలిపారు. 5,817 ఎంపిటీసీ స్థానాలు ఓఆర్ ఆర్ లోపలి గ్రామాలను సైతం సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేశారు. దీంతో ఎంపిటిసిల స్థానాలు సంఖ్య తగ్గింది. గత మార్చిలో 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 5,774కు తగ్గింది. మేడ్చల్మల్కాజ్గిరి జిల్లాలో 19 ఎంపిటిసి స్థానాలు ఉండగా ఆ జిల్లాను అర్బన్ జిల్లా మార్చారు. దీంతో 19 స్థానాలు కనుమ రుగైపో యాయి. ఆ జిల్లాను అర్బన్ జిల్లా మార్చారు. దీంతో 19 స్థానాలు కనుమ రుగైపో యాయి. ఖమ్మం, నారాయణపేట్, నాగర్ కర్నూ లు, కొత్తగూడెం జిల్లాల్లో నాలుగు చొప్పున, ములుగు, సంగారెడ్డి జిల్లాల్లో మూడు చొప్పున, రంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాలో ఒకటి చొప్పున ఎంపిటిసి స్థానాలు పట్టణ స్థానిక సంస్థల్లో వీలి నమ య్యాయి. రాష్ట్రంలో అత్యధికంగా నల్గొండ జిల్లాలో 352 ఎంపి టీసీ స్థానాలు ఉండగా.. అత్యల్పం గా ములుగు జిల్లాలో 84 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. జిల్లాల వారీగా.. ఎంపిటిసిల స్థా నాల వివరాలు మంచిర్యాలలో 166, ఆసిఫాబాద్లో 127, మంచిర్యాలలో 129, నిర్మల్ 157, కరీంనగర్లో 170. జగిత్యాలలో 216, సిరిసిల్లలో 123, పెద్దపల్లిలో 139, నిజామాబాద్లో 307, కామారెడ్డిలో 237, సిద్దిపేటలో 230, సంగారెడ్డిలో 273,మెదక్లో 190. రంగారెడ్డిలో 231, వికారాబాద్లో 227, మహ బూబ్నగర్లో 175, నారాయణపేటలో 132, నాగర్ కర్నూల్లో 210, గద్వాల్లో 142, వనపర్తిలో 133. సూర్యాపేటలో 235, నల్గొండలో 352, భువనగిరిలో 178, వరంగల్లో 130, హన్మకొండలో 129, ములు గులో 84, మహబూబాద్లో 193, భూపాలపల్లి 109. జనగామలో 134, ఖమ్మంలో 288, కొత్తగూడెంలో 288లో ఉన్నాయి.

# మున్సిపల్ శాఖలో అర్హత, శిక్షణ ఉంటేనే డిప్యుటేషన్

**ఆంధ్రప్రదేశ్‌లో, జూలై16 :** ఇకపై మున్సిపల్ శాఖ లో కమిషనర్, అడిషనల్ కమిషనర్ హోదాలో పని చేయాలంటే, సరైన అర్హతలు తప్పనిసరిగా ఉండాలి. ఈ కొత్త మార్గదర్శకాలను మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ అధికారికంగా విడుదల చేశారు. పట్టణ పాలనపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండటం కీలకం. సంబంధిత మున్సిపాలిటీ గ్రేడ్‌కు తగిన జీతభత్యాలు పొందే అధికారులు మాత్రమే ఈ పదవులకు అర్హులు అవుతారు. అనుభవం, అర్హత కలవారే ఎంపిక కానున్నారు. పలు శాఖల నుంచి అధికారుల డిప్యుటేషన్ ఈ నియామక ప్రక్రియలో పంచాయతీరాజ్ శాఖ, రెవెన్యూ శాఖ, స్టేట్ ఆడిట్, సచివాలయ శాఖల నుంచి అధికారులను డిప్యుటేషన్ పై తీసుకునే అవకాశం ఉంది. ఎంపీడీవోలు, డీఎల్‌డీవోలు, డిప్యూటీ సీఈవోలు, తహసీల్దార్లు, డిప్యూటీ కలెక్టర్లు, ఆడిట్ అధికారులతో పాటు, అసిస్టెంట్ సెక్రటరీలు కూడా ఇందులోకి వస్తారు. డిప్యుటేషన్‌పై వస్తున్నవారు తప్పనిసరిగా ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసి ఉండాలి. అలాగే డిగ్రీ పూర్తయి, ఏపీపీఎస్సీ నిర్వహించే పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉండాలి. వేటింగ్ లిస్టులో ఉండటం ఇక పనిచేయదు. విజిలెన్స్ క్లియరెన్స్, మాతృశాఖ అనుమతి తప్పనిసరి ఒక వ్యక్తి డిప్యుటేషన్ కోసం అర్హత పొందాలంటే, విజిలెన్స్ క్లియరెన్స్ తప్పనిసరిగా ఉండాలి. అంతేకాక మాతృశాఖ అనుమతి ఉండాలి. ఈ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు తెలిపారు. డిప్యుటేషన్ ద్వారా వచ్చిన అధికారులకు శాఖాపరంగా ప్రత్యేక శిక్షణనిస్తుంది. మున్సిపల్ పాలన విధానాలను పూర్తిగా అర్థం చేసుకునేలా ఈ శిక్షణ ఇవ్వనున్నారు.




# ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో కల్లు కాంపౌండ్లపై ముప్పేట దాడులు



**హైదరాబాద్ :** కల్లు కాంపౌండులపై ప్రత్యేకంగా దాడులు నిర్వహించాలని ఎన్ఫోర్స్ మెంటెరెక్టర్ షానవాజ్ ఖాసీం ఇచ్చిన అదేశాల మేరకు దాడులను ముమ్మరం చేశారు. హెచ్ఎఫ్, ఏ టీం లీడర్ అంజిరెడ్డి టీమ్లు నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 32 లీటర్ల కల్లు ను అక్రమంగా రవాణ చేస్తూ ఉండగా స్వాధీనం చేసుకున్నారు. ఒక్క బైక్ను సీజ్ చేసి, శాంపిల్ తీసుకున్నారు. కాంబ్లే గిరిధరిపై కేసు నమోదు చేశారు. ఎస్టిఎఫ్ సిసిఐ వెంకటేశ్వర్ల అధ్వర్యంలో గోల్కోండ, శంషాబాద్ బండ్లగూ ప్రాంతాల్లో కల్లు కాంపౌండ్లలో తనిఖీలు నిర్వహించి కల్లు శాంపిళ్లను సేకరించారు. సిఐ నాగరాజు ఆధ్వర్యంలో తనిఖీలు సిఐ నాగరాజు ఆధ్వర్యంలో మైలార్దేవరపల్లి హైదర్‌డ, ముద్దో వ్వాల, జంగంపేట్, ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. అన్ని కల్లు దుకాణాల్లో శాంపిళ్లను సేకరించారు. ఎస్టిఎఫ్బి టీం గద్వాల, రాయన్పేట, ఏదుర్తి నుంచి మసాయిపేట ప్రాంతాల్లో సిఐ బిక్షమారెడ్డి, సిఐ బిక్షమారెడ్డి, ఎస్ఐ బాలరాజులతోపాటు సిబ్బంది కలిసి 6 చోట్ల దాడులు నిర్వహించారు. ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఎలాంటి అనుమతులు, లైసెన్సు లేకుండా కల్లు దుకాణాలను నిర్వహిస్తుండంతో ఈ కల్లు కంపౌండ్లోని ఉన్న కల్లును నేలపాలు చేశారు. మరో 595 లీటర్ల కల్లును స్వాధీనం చేసుకుని అవసరమైన శాంపిల్స్ ను తీసుకున్నారు. మల్లయ్య, నరేందర్ కృష్ణ, వెంకటేష్ పద్మమ్మలపై కేసు నమోదుచేసి వారిని గద్వాల ఎక్సైజ్ స్టేషన్ అప్పగించారు. నాగర్ కర్నూల్ ఎక్సైజ్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బందితో కలిసి 350 లీటర్ల అనుమతి లేని కల్లును స్వాధీనం చేసుకుంటున్నారు. మంగునూర్, బిజినేపల్లి ప్రాంతాల్లో ద్యాడలు నిర్వహించారు. నాగర్ కర్నూల్ డిటిఎఫ్ సిఐ సిబ్బంది కలిసి ఒక వాహనంలో అనుమతులు లేకుండా తరలిస్తున్న 31.2 లీటర్ల కల్లును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశారు.

# జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై ప్రధానికి లేఖ రాసిన ఖర్గే, రాహుల్

**జమ్మూ కాశ్మీర్‌కు 2019లో** కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదాను రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సంయుక్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఓ లేఖ రాసారు. ఈ లేఖలో వారు జమ్మూ కాశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో చట్టాన్ని తయారు చేయాలని కోరుతూ ప్రధాని మోదీకి ఇవాళ ప్రతిపక్ష నేతలు మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ సంయుక్తంగా లేఖ రాశారు. రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో లడాక్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని కలపాలని కోరుతూ చట్టాన్ని చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత అయిదేళ్లుగా జమ్మూకశ్మీర్ ప్రజలు రాష్ట్ర హోదాను కోరారని రాహుల్, ఖర్గేలు తమ లేఖలో తెలిపారు. తమ డిమాండ్ చట్టపరమైందని, రాజ్యాంగ.. ప్రజాస్వామ్య హక్కుల పరిధిలో ఉందన్నారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్ర హోదా ఇచ్చారని, విభజనచేపట్టి పూర్తి స్థాయి రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చారని ఖర్గే ఆరోపించారు. కశ్మీర్‌కు మళ్లీ రాష్ట్ర హోదా ఇస్తామని గతంలో పలుమార్లు చెప్పినట్లు మోదీ గురించి కాంగ్రెస్ నేతలు వెల్లడించారు. గతంలో ఆర్టికల్ 370 గురించి కూడా పార్లమెంట్‌లో మాట్లాడుతూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను ఇవ్వనున్నట్లు ప్రధాని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.




# తెలుగు రాష్ట్రాల్లో భారీగా పెరిగిన కూరగాయల ధరలు

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో** కూరగాయల ధరలు గణనీయంగా పెరిగాయి. ముఖ్యంగా వర్షాభావం కారణంగా పంట దిగుబడులు తక్కువయ్యాయి. దీని ప్రభావంగా మార్కెట్లలో సరఫరా తగ్గిపోవడంతో ధరలు పెరిగాయి. రైతులు తక్కువగా పండించిన కూరగాయలు మార్కెట్‌లోకి రావడంతో డిమాండ్‌కు తగిన సరఫరా లేకపోవడమే దీనికి కారణమని వ్యాపారవేత్తలు చెబుతున్నారు. ఆకాశాన్ని అంటుతున్న పచ్చిమిరప, బీన్స్ ధరలు ప్రస్తుతం పచ్చిమిరప కిలో ధర రూ.100గా ఉండగా, బీన్స్ రూ.90, చిక్కుడు రూ.50 నుండి రూ.75 వరకు, క్యాప్సికం రూ.75గా, టమాటా రూ.4550 మధ్యలో విక్రయించబడుతోంది. అలాగే బెండకాయ కేజీ ధర రూ.45 వరకు చేరింది. ఇటీవలి నెలలతో పోలిస్తే ఈ ధరలు దాదాపు రెట్టింపు అయ్యాయని వినియోగదారులు చెబుతున్నారు. చిన్న కుటుంబాలు కనీసం వారానికి రూ.500తో సరిపెట్టుకునే స్థితిలో ఉండేవారు ఇప్పుడు ఆ మొత్తంతో ఒక వారంకూడా కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందని వారి వాపోతు. సామాన్యులకు భారంగా మారుతున్న ఖర్చులు ఈ ధరల పెరుగుదలతో మధ్యతరగతి మరియు పేద కుటుంబాలపై తీవ్ర భారం పడుతోంది. నెలకు ఒకేసారి కూరగాయల కొనుగోలు చేయడం కాకుండా, రోజువారీగా కొంత కొంత తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు కనీసం రెండు కేజీలు తీసుకున్నా రూ.200 దాటిపోతోంది. రోజూ పండ్లు, కూరగాయలతో ఆరోగ్యంగా ఉండాలనుకుంటే డబ్బే ఎక్కువ కావాలి" అంటూ వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ధరల పెరుగుదలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ఎసిబి వలలో నెల్లిమర్ల కమిషనర్



**నెల్లిమర్ల, (విజయనగరం జిల్లా) :** నెల్లిమర్ల నగరపంచాయతీ కమిషనర్ ఏ.తారక్నాథ్ మంగళవారం ఏసీబీకి చిక్కారు. పట్టణంలోని పద్మశాలి వీధిలో నివసిస్తున్న ఓ వ్యక్తి వద్ద నుంచి ఇంటి నిర్మాణం నిమిత్తం ప్లాన్ అప్రూవల్ కోసం మున్సిపల్ కార్యాలయంలోని తన గదిలో రూ. 15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఏసీబీ డీఎస్పీ రమ్య అందిచిన వివరాలిలా ఉన్నాయి. నెల్లిమర్లనగ ర పంచాయతీ పరిధిలోని పద్మశాలివీధిలో నివశిస్తున్న బురిడి మహేష్ అదే వీధిలో ఇల్లు నిర్మించుకుంటున్నారు. సదరు ఇంటికి ప్లాన్ అప్రూవల్ నిమిత్తం ఇటీవల దరఖాస్తు చేసుకున్నారు. కమిషనర్ అంగీకరించలేదు అయితే ప్లాన్ అప్రూవల్ కోసం నగర పంచాయతీ కమిషనర్ తారకానాథ్ మహేష్ నుంచి రూ.20 వేలు లంచం డిమాండ్ చేశారు. రూ.15 వేలు నగదు రూపంలో, మిగిలిన రూ.5 వేలకు దివాన్ కాట్ బెడ్ ఇవ్వాలని కోరారు. ప్లాన్ కోసం అవసరమైన ఫీజు చెల్లించానని, లంచం ఇవ్వలేనని మహేష్ ప్రాధేయపడ్డారు. అయినా సరే కమిషనర్ అంగీకరించలేదు. దీంతో మహేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచన మేరకు మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో నగర పంచాయతీ కార్యాలయం లోని కమిషనర్ ఛాంబర్కు వెళ్లిన మహేష్ రూ. 15 వేలు అందజేశారు. లంచం తీసుకుం టుండగా ఏసీబీ డీఎస్పీ రమ్య ఆధ్వర్యంలో సిబ్బంది రెడ్ హ్యాండెడ్గా కమిషనర్ తారకానాథ్‌ను, పట్టుకున్నారు. అనేక ఆరోపణలు కేసు నమోదు చేశామని, బుధవారం కోర్టులో హాజరుపరుస్తామని డీఎస్పీ తెలిపారు. నగర పంచాయతీ కమిషనర్ తారక్నాథ్ పై మొదటి నుంచి అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. వెళ్లి లంచాలు డిమాండ్ చేసినట్లు విమర్శలు గుప్పుమన్నాయి. ఇదే విషయాన్ని గత మూడు దఫాలుగా జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో సభ్యులు ప్రస్తావించారు. ఒకానొక సందర్భంలో బాధితులతోనే నేరుగా సమావేశాల్లో చెప్పించారు. అయినా సరే కమిషనర్ తీరులో ఏమాత్రం మార్పు రాలేదు. అంతా సవ్యంగా జరిగితే ఈ నెలాఖరుకు ఆయన ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఇంతలోనే ఏసీబీ అధికారులకు పట్టుబడటం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

వార్త
న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి



DOWNLOAD

# ఆందోళన కలిగిస్తున్న నిఫా వైరస్..

**కేరళలో** ప్రమాదకర నిఫా వైరస్ మరోసారి విజృంభించడం ప్రారంభించింది.. ఈ వ్యాధి సోకి ఒక టీనేజర్ గత నెల 1న కోజీకోడ్‌లోని ఒక ప్రైవేట్ దవాఖానలో మరణించిన విషయం తెలిసిందే. తాజాగా నిఫా కారణంగా మరో మరణం నమోదైంది. పాలక్కాడ్‌లోని మన్నార్కాడ్ ప్రాంతానికి చెందిన 50 ఏళ్ల వ్యక్తి తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బందితో మరణించాడు. అతడికి నిర్వహించిన ప్రాథమిక పరీక్షల్లో నిఫా నిర్ధారణ అయ్యింది. దీంతో కేరళ ఆరోగ్య శాఖ అప్రమమైంది. ఆరు జిల్లాల్లో అలర్ట్ ప్రకటించింది. పాలక్కాడ్, మలప్పురం, కోజీకోడ్, త్రిస్సూర్, కన్నూర్, వయనాడ్ జిల్లాల్లో హై అలర్ట్ ప్రకటించారు. నిఫా, నియంత్రణ చర్యలు, కాంటాక్ట్ ట్రేసింగ్‌ను ముమ్మరం చేశారు. ద్రవాల ద్వారా సోకుతుంది మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 675 మంది నిఫా కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్నట్లు కేరళ ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ తెలిపారు. మలప్పురం జిల్లాలో 210, పాలక్కాడ్‌లో 347, కోజీకోడ్‌లో 115, ఎర్నాకులంలో ఇద్దరు, త్రిస్సూర్‌లో ఒకరు ఉన్నారు. మలప్పురంలో ఓ వ్యక్తి నిఫా కారణంగా ఐసీయూలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఈ జిల్లాలో 82 నమూనాలను పరీక్షించగా నెగెటివ్ వచ్చినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. ఇక పాలక్కాడ్‌లో 12 మంది ఐసోలేషన్‌లో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 38 మంది రిస్క్ కేటగిరీలో, 139 మంది హైరిస్క్ కేటగిరీలో ఉన్నారని వివరించారు. దక్షిణ భారతదేశంలో తొలిసారి నిఫా వైరస్ కేసు మే 19, 2018లో కోజికోడ్ జిల్లాలోనే బయటపడింది. ఈ వైరస్ కారణంగా 2018, 2021లో మరణాలు నమోదయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. జంతువుల నుండి ప్రజలకు ఈ వైరస్ వ్యాస్తుంది. కలుషితమైన ఆహారం, ఈ వ్యాధి బారి నపడిన వారి నుంచి ఇది నేరుగా మరో వ్యక్తికి సంక్రమిస్తుంది. ముఖ్యంగా ముక్కు నుం చి, నోటి నుంచి వచ్చే ద్రవాల ద్వారా సోకు తుంది. ఈ వైరస్ లక్షణాలు తొందరగా బయట పడవు.




# పనివేళలపై వివాదం!

**ఉద్యోగులు, కార్మికులకు సంబంధించి..** వారు రోజుకు ఎన్ని గంటల పాటు పని చేయాలన్న అంశం ప్రస్తుతం వివాదాస్పదంగా మారింది. మొట్టమొదటిగా ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎన్ఎన్ సుబ్రహ్మణ్యన్ తమ సంస్థ ఉద్యోగులతో నిర్వహించిన ఒక సమావేశంలో మాట్లాడుతూ వారానికి కనీసం 90 గంటల పాటు పనిచేయాలని అన్నారు. అంతే కాకుండా ఆదివారం కూడా తమ విధుల్లో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు. ఆదివారాలు ఇంట్లో కూర్చొని భార్యల ముఖాలు చూస్తూ గడపడం సరికాదని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనికి అనుగుణంగా ఇన్ఫోసిస్ సంస్థ ఫౌండర్ నారాయణమూర్తి కూడా పనివేళల అంశంలో సుబ్రహ్మణ్యన్కు అనుకూలంగా ప్రకటన చేశారు. అయితే ఆనంద్ మహీంద్ర మాత్రం వీరిద్దనీ తాను ఎంతో గౌరవిస్తానని చెబుతూనే పనివేళల సమయంలో గంటలతో పనిలేదని, వారు చేస్తున్న పనికి సంబంధించి నాణ్యమైన ఉత్పత్తి ఇస్తే సరిపోతుందని అన్నారు. అంటే వారానికి 90 గంటలు అవసరం లేదని. 48 గంటలు పని చేసినా సంతృప్తికరంగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం తాజాగా వాణిజ్య సముదాయాల్లోను, దుకా ణాల్లోను పని చేసే వారు రోజుకు పది గంటలు పనిచేయడానికి వీలుగా ఉత్తర్వులను జారీ చేసింది. అయితే ఒక నిబంధన విధిస్తూ వారంలో 48 గంటల పనివేళలు మించకుండా చూసుకోవాలని స్పష్టం చేసింది. ఒకవేళ ఈ పనివేళలు 48 గంటలకు మించితే ఉద్యోగులకు అదనపు వేతనం చెల్లించాలని స్పష్టం చేసింది. ఇప్పటికే ప్రైవేటు యాజమాన్యాలు తమ ఉద్యోగులతో ఎక్కువ సమయం పని చేయిస్తున్నారు. ఈ తరుణంలో ప్రభుత్వం జారీ చేసిన ఈ ఉత్తర్వులు సిబ్బందికి కొంత ఇబ్బందికరంగా పరిణమించే పరిస్థితి ఏర్పడింది.

# 18న గుంతకల్లు రైల్వే ఇన్స్టిట్యూట్ పాలక మండలిఎన్నికలు




**జూలై16,గుంతకల్లు రైల్వే:**రైల్వేలో నిత్యం రేయింబవళ్లు చెమటోడ్చి కష్టపడి పనిచేసే శ్రామికులకు కాలక్షేపం నిమిత్తం, మానసిక ఒత్తిడిని తగ్గించి ప్రశాంతతను ఆహ్లాదభరిత వాతావరణాన్ని కల్పించడం కోసం నాటి ఆంగ్లేయులు రైల్వేలో అధికారుల కోసం ఆఫీసర్స్ క్లబ్బు, సిబ్బంది కోసం రైల్వే ఇన్స్ స్టిట్యూట్లను ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణకు సభ్యుల నుంచి సభ్యత్వ రుసుము, రైల్వే నుంచి స్టాఫ్ బెనిఫిట్ ఫండ్స్ ఆయా ఇన్స్ స్టిట్యూట్లకు మంజూరు చేస్తారు. లలిత కళల ప్రోత్సాహకానికి కళాపోషణకు అధిక ప్రాధాన్యతనిచ్చే రాయలసీమ, సీడెడ్ ఏరియాలో రైల్వే లలితకళల ప్రోత్సాహ వేదిక అయిన గుంతకల్లు రైల్వే ఇన్స్ స్టిట్యూట్కు రానున్న రెండేళ్ల కాలవ్యవధికిగాను కొత్త పాలక మండలిని,ఎన్నుకునేందుకు రైల్వే శాఖ ఈ నెల 18న సార్వత్రిక ఎన్నికలను నిర్వహించేందుకు చేపట్టిన ఎన్నికల ప్రక్రియ దాదాపుగా ముగింపు దశకు చేరుకుంది.ప్రతి రైల్వే కార్మికులకి తెలిసిన విషయమే దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కేంద్రంలోని రైల్వే ఇన్స్టిట్యూట్లో ఒకానొక సమయంలో 8వేల పైబడి సభ్యులు ఉన్న ఓటర్ల సంఖ్య ప్రస్తుతం 943కు పడిపోయింది. వీటికి ప్రధాన కారణమేంటో రైల్వేలో సర్వీసు చేసి పదవి విరమణ చేసిన ఎవర్గ్రీన్ దశకంలో ఉన్న సీనియర్ సిటిజన్స్ అయిన ప్రతి రైల్వే కార్మికులకి తెలిసిన విషయమే. 1990వ దశకం వరకు లలిత కళల పట్ల ఆసక్తి, అభిరుచి గల ఔత్సాహికులు, సాహితీ బంధువులు, కళాకారులు, క్రీడాకారులు మొత్తానికి లలిత కళల పట్ల ఆసక్తి, అభిరుచి గల ఔత్సాహిక అభిమానులు మాత్రమే ఇన్ స్టిట్యూట్ పాలక మండలికి జరిగే ఎన్నికల్లో పోటీ చేసేవారు.18న గుంతకల్లు రైల్వే ఇన్స్టిట్యూట్ పాలక మండలిఎన్నికలు క్రీడల పోటీలు నిర్వహించే విధానానికి కాలక్రమేనా రైల్వే ఇన్స్ స్టిట్యూట్ పాలక మండలులకు జరిగే ఎన్నికలలో రైల్వేలోనూ ఏ కార్మిక సంఘాలు తమ తమ ప్యానెల్స్ను పోటీకై నిలపడం ఆరంభించాయి. ఏటా సాహితీ, సంప్రదాయ, సాంస్కృతిక క్రీడల పోటీలు నిర్వహించే విధానానికి స్వస్తి పలికి, జయాపజయాలతో తమ పరపతికి చక్కని అవకాశంగా కార్మిక సంఘాలు భావించి తమ తమ ప్యానెల్స్ ను నిలపడం ప్రారంభించాయి. నాటి నుండి రైల్వే ఇన్స్ స్టిట్యూట్లు అంటే కేవలం వివాహాది శుభకార్యాలకు అద్దెకు ఇచ్చే ఫంక్షన్ హాల్స్ గా తయారయ్యాయి. వీటిని నిర్వహించేందుకు ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికలు జరగబోతున్నాయి.

# ట్రంప్ హత్యకు కు? వైట్ హౌస్పై దాడి భయంతో లాక్డౌన్

**జూలై16,అమెరికా అధ్యక్ష భవనం** వైట్ హౌస్లో జులై 16, 2025న భద్రతా ఉల్లంఘన కారణంగా తీవ్ర కలకలం రేగింది. ఈ ఘటన సందర్భంగా వైట్ హౌస్ను తాత్కాలికంగా లాక్డౌన్ చేసినట్లు అధికారులు ప్రకటించారు. గుర్తు తెలియని వ్యక్తి వైట్ హౌస్ భద్రతా కంచె దాటి ఒక ఫోన్ను నార్త్ లాన్పైకి విసిరినట్లు తెలుస్తోంది. ఈ సంఘటన సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైట్ హౌస్లోనే ఉన్నారని, ఈ ఘటన ఆయనపై హత్యాయత్నంతో ముడిపడి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సంఘటన ట్రంప్పై 2024లో జరిగిన హత్యాయత్నం జరిగిన రోజు సమీపంలో సంభవించడం గమనార్హం.ట్రంప్ హత్యకు కు? వైట్ హౌస్పై దాడి భయంతో లాక్డౌన్ భద్రతా ఉల్లంఘనఈ భద్రతా ఉల్లంఘన గురించి సమాచారం అందిన వెంటనే సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు వేగంగా స్పందించారు. వైట్ హౌస్లో ఉన్న పత్రికా ప్రతినిధులను తక్షణం బ్రీఫింగ్ రూమ్కు తరలించారు. ఈ ఘటనను బాంబు బెదిరింపుగా భావించిన అధికారులు, విసిరిన వస్తువు ఫోన్గా గుర్తించిన తర్వాత పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకొచ్చారు. అయితే, ఈ ఘటన ట్రంప్పై గతంలో జరిగిన హత్యాయత్నాల నేపథ్యంలో అనేక అనుమానాలను రేకెత్తించింది.థామస్ మాథ్యూ క్రూక్స్ కాల్పులు 2024 జులై 13న పెన్సిల్వేనియాలోని బట్లర్లో ట్రంప్ ప్రచార ర్యాలీలో జరిగిన



హత్యాయత్నంలో ఆయన చెవిలో గాయమైంది. థామస్ మాథ్యూ క్రూక్స్ అనే 20 ఏళ్ల యువకుడు 15 రైఫిల్తో కాల్పులు జరిపాడు. ఈ దాడిలో ఒక వ్యక్తి మృతి చెందగా, ఇద్దరు గాయపడ్డారు. క్రూక్స్ను సీక్రెట్ సర్వీస్ స్నిపర్ చంపేశాడు. అదే సంవత్సరం సెప్టెంబర్లో ఫ్లోరిడాలోని ట్రంప్ ఇంటర్నేషనల్ గోల్ఫ్ క్లబ్ వద్ద ర్యాన్ రౌత్ అనే వ్యక్తి ట్రంప్ను లక్ష్యంగా చేసుకుని దాడికి ప్రయత్నించాడు.

# భారత్ పై ట్రంప్ ప్లాన్ ను తిప్పికొట్టిన కేంద్రం



**జూలై16,మరికొన్ని రోజుల్లో అమెరికా** అధ్యక్షుడు ట్రంప్ సుంకాలతో విరుచుకుపడ్డానికి రెడీగా ఉన్నారు. ఈ క్రమంలో అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారత్ సిద్ధమైంది. దీనికి సంబంధించి రెండు దేశాల మధ్యనా చాలా రోజుల నుంచి సుదీర్ఘ చర్చలు జరుగుతున్నాయి. ఇవి ఒక కొలిక్కి వచ్చాయని త్వరలోనే డీల్ ను ప్రకటిస్తారని తెలుస్తోంది. చాలా వరకు భారత్ ఉత్పత్తులపై 10 శాతం సుంకాలను విధించడానికి అమెరికా ఒప్పుకున్నట్టు సమాచారం. కొన్నింటిపై మాత్రం అధిక టారీఫ్ లు తప్పవని చెబుతున్నారు. అలాగే అమెరికా నుంచి వచ్చే ఉత్పత్తులపై 5 నుంచి 8 శాతం వరకు భారత్ సుంకాలు విధించడానికి డీల్ కుదిరిందని వార్తలు వస్తున్నాయి.భారత్ పై ట్రంప్ ప్లాన్ ను తిప్పికొట్టిన కేంద్రం ఎట్టిపరిస్థితుల్లోనూ రెడీగా లేదని తెగేసి చెప్పిన భారత్ అయితే ఈ ఒప్పందంలో అమెరికా వ్యవసాయ, పాడి ఉత్పత్తులకు మాత్రం భారత్ నో చెప్పింది. డీల్ లో భాగంగా అమెరికా పాడి ఉత్పత్తుల మీద చాలా ఒత్తిడి తెచ్చిందని..అయినా భారత్ గట్టిగా నిలబడిందని తెలుస్తోంది. భారత్లో ఈ రంగాలపై ఆధారపడిన కోట్లాది మంది ప్రయోజనాలు దెబ్బతింటాయని స్పష్టం చేసిందని చెబుతున్నారు. దానికి తోడు అమెరికా పాటు నాన్ వెజ్ పాలని దిగుమతి చేసుకోవడానికి భారత్ ఎట్టిపరిస్థితుల్లోనూ రెడీగా లేదని తెగేసి చెప్పేసినట్టు సమాచారం.సంస్కృతి, సంప్రదాయాలకు విరుద్ధం: భారత్పాలన్నీ ఒకే రకంగా ఉంటాయి కదా. ఎక్కడైనా అవే ఆవులు, గేదెలు. అవి ఇచ్చే పాలు నాన్ వెజ్ ఎలా అవుతాయి అనుకుంటున్నారా. అయితే అమెరికాలో పాడి ఉత్పత్తులు, వాటి పోషణ కాస్త భిన్నగా ఉంటుంది. అక్కడ ఆవులకు గడ్డితో పాటూ కోళ్ళు, చేపలు ఇతర పశువులకు సంబంధించి వ్యర్థ భాగాలు, కొవ్వులతో తయారు చేసిన పదార్థాలను ఆహారంగా వేస్తుంటారు. ఇవి తినడం వలన పాలు మరింత ఎక్కువగా వస్తాయని అంటారు. దీనిపై భారత్ అభ్యంతరం వ్యక్తం స్తోంది. అంతేకాదు ఒకరకంగా పవిత్ర పదార్థ కూడా. అలాంటిది అమెరికాలో జంతు పదార్థాలను తినే ఆవులు, గేదెల నుంచి వచ్చే నాన్ వెజ్ పాలు, పాల పదార్థాలు సంస్కృతి, సంప్రదాయాలకు విరుద్ధమని భరత అధికారుల వాదన. అందుకే పాడి ఉత్పత్తులకు నో చెప్పింది. కేవలం ప్రాసెస్ చేసిన పాడి ఉత్పత్తుల దిగుమతులకే అంగీకరించింది. వాటిపైనా జంతు సంబంధిత ఆహారం వాడలేదనే ధ్రువీకరణ తప్పనిసరి అని స్పష్టం చేసింది.

# గాజాలో పోషకాహార సంక్షోభం-యు.ఎన్.నివేదికలో ఆందోళనకర వివరాలు

**జూలై16,గాజాలో పౌరజనజీవనం** రోజురోజుకీ మరింత దయనీయంగా మారుతోంది. ఇజ్రాయెల్ విధించిన దిగ్బంధన వల్ల 2 మిలియన్లకు పైగా ప్రజలు తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. మౌలిక అవసరాలైన ఆహారం, మందులు, ఇతర సహాయ సామాగ్రి సకాలంలో చేరకపోవడం వల్ల ప్రజల ఆరోగ్యం హరిస్తోంది.పిల్లల్లో పోషకాహార లోపం రెట్టింపు-మరియు ఆందోళన మార్చి 2024లో ప్రారంభమైన దిగ్బంధనాన్ని తిప్పికొట్టిన తరువాత, పోషకాహార లోపంతో బాధపడే పిల్లల సంఖ్య వేగంగా పెరిగింది. జూన్లో తన క్లినిక్లలో 16,000 మందికి పైగా పిల్లలను పరీక్షించగా, 10.2 మందికి తీవ్ర పోషకాహార లోపం ఉన్నట్లు వెల్లడైంది.మార్చిలో ఇదే సంస్థ పరీక్షించిన పిల్లల్లో 5.5 మందిలో పోషకాహార లోపం కనిపించింది. ఇది నెలల వ్యవధిలో దాదాపు రెట్టింపు అవడం ఆందోళనకరం.గాజాలో పోషకాహార సంక్షోభం-నివేదికలో ఆందోళనకర వివరాలు గాజాలో పోషకాహార సంక్షోభం - గీవి నివేదికలో ఆందోళనకర వివరాలు తన సొంత డేటా ప్రకారం.జూన్లో 5,870 కేసుల్ని నమోదు చేసింది. ఇది ఫిబ్రవరిలో ఉన్న 2,000 కేసులతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ. ఇజ్రాయెల్ పరిమితంగా ఆహార సరఫరా-గీవి అవసరాలకు దూరమైన సాయం మే చివరి నుండి ఇజ్రాయెల్ రోజుకు సగటున 69 ట్రక్కులను మాత్రమే గాజాలోకి అనుమతిస్తోంది.అయితే గాజా ప్రజలను నిలబెట్టడానికి రోజుకు కనీసం 500 ట్రక్కులు అవసరం అని గీవి అంచనా వేస్తోంది. గాజాలో సహాయ పంపిణీలో ఆలస్యం, బంద్ పడ్డ ట్రక్కులు, మరియు సరిహద్దుల్లో ఏర్పడిన అడ్డంకులు సహాయ సేవలపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి.మధ్య ఆరోపణలు ఇజ్రాయెల్ సైనిక విభాగం సహాయం పంపిణీలో విఫలమవుతోందని ఆరోపించింది. అయితే మాత్రం సైనిక కదలికలపై ఆంక్షలు, భద్రతా సమస్యలు కారణంగా పంపిణీలో ఆటంకాలు ఏర్పడుతున్నాయని వివరణ ఇచ్చింది.బిబీసీ ద్వారా ఆహార పంపిణీ - పౌరులపై కాల్పులు అమెరికన్ కాంట్రాక్టర్ బిబీసీ, రఫా మరియు మధ్య గాజాలో నాలుగు కేంద్రాల ద్వారా మే చివరి నుండి 70 మిలియన్ల



భోజనాలకు సమానమైన ఆహారాన్ని పంపిణీ చేసింది. అయితే, ఈ కేంద్రాలకు వెళ్లే రోడ్లపై భారీ జనసమ్మేళనం కారణంగా ఇజ్రాయెల్ దళాలు కాల్పులు జరిపాయి.ఈ కాల్పుల్లో 840 మందికి పైగా మృతిచెందారు, 5,600 మందికి పైగా గాయాలయ్యాయి. చాలామంది గజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం సాధారణ పౌరులే.యుద్ధం ప్రభావం - హమాస్ దాడి తరువాత దారుణ పరిస్థితి అక్టోబర్ 7, 2023న హమాస్ దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ యుద్ధ చర్యలు ముమ్మరం చేసింది. ఇప్పటి వరకు 58,400 మందికి పైగా పాలస్తీనియన్లు మృతిచెందారు, వారిలో సగం మంది మహిళలు, పిల్లలే.మరో 139,000 మందికి పైగా గాయపడ్డారు.హమాస్ దాడిలో 1,200 మంది ఇజ్రాయెల్ పౌరులు చనిపోయారు, 251 మంది అపహరణకు గురయ్యారు. ఇప్పటికీ 50 మంది బందీలుగా ఉన్నట్లు అంచనా.గాజాలోని మానవీయ పరిస్థితులు తీవ్రమవుతున్నప్పటికీ, అవసరమైన మద్దతు, ఆహారం మరియు వైద్య సహాయం పూర్తి స్థాయిలో అందడం లేదు.మరియు ఇతర అంతర్జాతీయ సంస్థలు పరిస్థితిని మెరుగుపరచేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, రాజకీయ, భద్రతా అడ్డంకులు సమర్థవంతమైన సహాయాన్ని ఆపేస్తున్నాయి. ఈ సంక్షోభం అర్హులైన లక్షల మంది ప్రజల జీవితాలను ముప్పు లోకి నెట్టి, భవిష్యత్తును చీకటి లోకంగా మార్చుతుంది.

# ఆడి పాడే బతుకమ్మ



**జూలై16,తరతరాల సజీవన సంస్కృతులు,** సంప్రదాయాలకు పల్లెలు వాళ్ల ప్రతి పండుగ ఆచారాలు, సంస్కృతిని ప్రస్ఫుటిస్తుంది. తరతరాలుగా పెద్దలిచ్చిన ఆస్తిపాస్తుల్ని దాచిపెట్టుకొని, ముందు తరాల వారికి అందించడమే ఆనవాయితీ అనుకుంటే పొరపాటు. ఎందుకంటే సంపద కంటే గొప్పది సంస్కృతి. సంస్కృతిలోనే జీవన విలువలు దాగున్నాయి.ఆ విలువలు ప్రకృతితో మమేకమై జరుపుకునే ప్రతీ పండుగలోనూ ఉంటాయి. ప్రకృతి అనే శక్తికి భక్తి అనే ఆచారంతో ప్రజలందరినీ రక్షించమనే వేడుకోలు వినిపిస్తుంది. తెలంగాణ ప్రాంతంలో చెప్పుకోదగ్గ ఆట పాటల పండుగ బతుకమ్మ ప్రపంచంలో ఎక్కడా లేని, కనీ వినీ ఎరుగని విధంగా ప్రకృతిపూల బతుకమ్మ పండుగను తెలంగాణలోనే జరుపుకోవడం విశేషం. ఈ ఆశ్వయుజ మాసం మహాలయ అమావాస్య రోజున ఎంగిలిపూలు పేరుతో మొదలై దుర్గాష్టమి నాటి సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. పిల్లలు, పెద్దలు, వయస్సుతో సంబంధం లేకుండా ఆత్మీయానుబంధాలతో కలసి మెలసి, ఆడిపాడుకునే పండుగ బతుకమ్మ. మహాలయ అమావాస్య మొదలు తొమ్మిది రోజులు భక్తితో గౌరమ్మకు మహిళలు పూజలు చేసే పండుగ.ఆశ్వయుజ మాసంలో ప్రకృతంతా పచ్చదనంతో పుడమిపై నిండు ముత్తైదువలా కొలువై ఉంటుంది. రంగు రంగుల పువ్వులతో భూమి ఇంద్రధనస్సు చీరెను చుట్టుకొన్నట్లు ఉంటుంది. మహిళలు, ఇంటి ఆడపడుచులు, ఎంత దూర ప్రాంతంలో ఉన్నా తమ పుట్టింటికి ఆనందంతో వచ్చే పండుగ బతుకమ్మ.మెట్టినింట్లో ఎన్ని బాధలున్నా, కొంత విడుపుగా తల్లిగారింటికి వచ్చి బంధువులను, స్నేహితులను, ఊరిని చూసుకొని ముచ్చటించుకునే ఆటపాటల పూల పండుగే కాకుండా తొమ్మిది రోజుల స్త్రీల పండుగ. వానలు వెలిసిన తర్వాత నిండు కుండల్లా నీళ్లతో చెరువులన్నీ కళకళలాడుతూ ఉన్న తరుణంలో, శరదృతువు ప్రవేశించే శుభ ఘడియల్లో తొమ్మిది రోజుల పాటు తెలంగాణలో పల్లె పల్లెనా, పట్టణాల్లో చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రకృతి పూల పండుగ బతుకమ్మను జరుపుకోవడం విశేషం.ప్రకృతితో మమేకమై జరుపుకునే ఈ తొమ్మిది రోజుల పండుగకు ఎంతో ప్రాచుర్యం ఉంది. తొమ్మిది రోజుల పాటు



జరుపుకునే బతుకమ్మను ఒక్కొక్క రోజు ఒక్కో పేరుతో పూజిస్తారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ; రెండో రోజు అటుకుల బతుకమ్మ; మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ; నాలుగో రోజు నానుబియ్యం బతుకమ్మ; ఐదో రోజు అట్ల బతుకమ్మ; ఆరో రోజు అలిగిన బతుకమ్మ; ఏడో రోజు వేపకాయల బతుకమ్మ; ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ; తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ లేదా పెద్ద బతుకమ్మ.బతుకమ్మను పేర్చడం వివిధ రకాల పూలతో పళ్లెంలో లేదా వెదురు బుట్టల్లో ఆకుపచ్చని ఆకులు (గుమ్మడి ఆకులు) పరిచి దొంతరలు దొంతరలుగా రంగు రంగుల పూల వరుసలను పేర్చి, పైన పసుపుతో గౌరమ్మను ఉంచి పసుపు, కుంకుమలతో పూజిస్తారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ పెద్దదిగా పేర్చడం విశేషం. తరువాతి రోజుల్లో చిన్నగా పేరుస్తారు. దుర్గాష్టమి రోజున చేసే బతుకమ్మను సద్దుల బతుకమ్మ అంటారు.విధంగా బతుకమ్మలను భక్తి శ్రద్ధలతో పేర్చి, సాయంత్రం ఆడి పాడి స్త్రీలందరు ఒకరికొకరు వాయనాలు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి మొదలు తొమ్మిది రోజులు ఎంతో సంబురంగా బతుకమ్మలను పేర్చి పండుగ జరుపుకోవడం నేటికీ ఆచారంగా అనుసరించడం మన సంస్కృతికి ఆనవాయితీగా చెప్పుకోవచ్చు. పాత రోజుల్లో మహిళలంతా కలిసి గ్రామాల్లో ఒకే దగ్గర బతుకమ్మను పేర్చి గౌరీదేవతకు పూజాది కార్యక్రమాలు నిర్వహించి ఆ బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడేవారు. రాను రాను కొన్ని మార్పులు చోటు చేసుకోవడంతో సాయంత్రం మహిళలు తమ ఇంటివద్దనే బతుకమ్మలను పేర్చి ఆడి, తర్వాత బతుకమ్మలను తోటి మహిళలతో సమీప చెరువు వద్దకు తీసుకెళ్లి అక్కడ బతుకమ్మ పాటలతో భక్తి శ్రద్ధలతో ఆడి పాడి నిమజ్జనం చేస్తారు.ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్ర పండుగగా బతుకమ్మ మరింత వైభవాన్ని సంతరించుకుంది. వర్గ, వర్ణ, కుల, ప్రాంత భేదాలు లేకుండా సమతా ప్రతీకగా వెలుగొందుతోంది. బతుకమ్మ నైవేద్యాలదీ ప్రత్యేకతగానే చెప్పుకోవాలి. ఈ తొమ్మిది రోజులలో ఒక్కోరోజు ఒక్కో రకమైన ఆరోగ్య ప్రదాయినిగా ప్రసాదం చేస్తారు.

మొదటి రోజు నువ్వులు, బెల్లంతో చేసిన ప్రసాదం.
రెండో రోజు బెల్లం, అటుకులతో ప్రసాదం.
మూడో రోజు ముద్దపప్పు, పాలు, బెల్లంతో ప్రసాదం.
నాలుగో రోజు నానుబియ్యం, పాలు, బెల్లం నైవేద్యం.
ఐదో రోజు అట్ల బతుకమ్మ-అట్లు నైవేద్యంగా.
ఆరో రోజు అలిగిన బతుకమ్మ-ఆ రోజు బతుకమ్మ ఆడరు.
ఏడో రోజు వేపకాయల బతుకమ్మ-బియ్యంపిండి ఉండలు.
ఎనిమిదవ రోజు వెన్నముద్దల బతుకమ్మ-నువ్వులు, వెన్న లేదా నెయ్యి, బెల్లంతో.తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ-మలీద ముద్దలు ప్రసాదం.

ఈ ప్రసాదాలన్నీ ఆరోగ్యప్రదాయినిలే. ప్రకృతిని ఆరాధిస్తూ బంగారు భవిష్యత్తుకు ఎలాంటి ఆపద రాకుండా నిండునూరేళ్ల జీవితం పండుగలా సాగాలని గౌరీమాతను పూజించడమే బతుకమ్మ పండుగ. బతుకమ్మను పేర్చాక పసుపుతో గౌరీమాతను తయారు చేస్తారు. బతికించి కోరికలు తీర్చే అమ్మగా గౌరీమాతను మహిళలు పూజిస్తారు.పెళ్లి కాని అమ్మాయిలు మంచి భర్త రావాలని, పెళ్లయిన స్త్రీలు నిండునూరేళ్లు తమ భర్త, కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని బతుకమ్మను పూజిస్తారు. ఈ పండుగలో స్త్రీలు అనేక రకాల పాటలు పాడతారు. ఒక స్త్రీ పాట చెబుతుంటే, మిగతావాళ్లు వంతగా పాడతారు. ఉయ్యాల, కోలో, వలలో, కోయిలా, తుమ్మెదా, రామచిలకా, ఓ రాచగుమ్మడి, చెలియ, మల్లియలో, చందమామ, గౌరమ్మ వంటి పదాలతో పాటలు పాడి పండుగకు రక్తికట్టిస్తారు.బతుకమ్మ ఒక సామూహిక ఉత్సవం. ఎటువంటి తారతమ్యాలు లేకుండా అందరూ కలసి ఈ పండుగలో పాలుపంచుకుంటారు. మగవారు సైతం బతుకమ్మ పేర్చడానికి, నిమజ్జనం చేయడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తారు. పిల్లలు, పెద్దలు అందరూ తొమ్మిది రోజుల పాటు ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు.తరాలు మారినా, వేషధారణలు మారినా, సంస్కృతిలో భాగమైన ప్రకృతి పూల పండుగను భక్తి శ్రద్ధలతో బతుకమ్మ పండుగగా జరుపుకోవడం విశేషం! తెలంగాణలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారు ఈ పండుగను అదే భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. బతుకమ్మ చారిత్రక విశిష్టతను గుర్తించి రాష్ట్ర పండుగగా అధికారిక గుర్తింపు ఇవ్వడం గర్వకారణం.

# భారత్లో టెస్లా వై మోడల్ కారుపై రూ.29 లక్షల పన్ను



**జూలై16,అమెరికాలో ఈ కారు** ధర రూ. 33 లక్షలు టెస్లా వెబ్సైట్ ప్రకారం.. లో ఒక మోడల్ ధర రూ. 59.89 లక్షలు కాగా మరొక మోడల్ ధర రూ. 67.89 లక్షలు. ఇతర దేశాలతో పోలిస్తే ఈ ధర చాలా ఎక్కువ. అమెరికాలో ఈ కారు ధర దాదాపు రూ. 33 లక్షలు. టెస్లా ఖరీదైన కారుపై చాలా మంది కోపంగా ఉన్నారు. ఈ కారుపై విధించిన పన్నుపై వినియోగదారులు మండిపడుతున్నారు. కారు ధరలో దాదాపు సగం పన్ను రూపంలో కేంద్ర ప్రభుత్వానికి వెళుతుంది. ఈ నేపథ్యంలోనే ప్రజలు సోషల్ మీడియాలో టెస్లా పేరును అని పిలుస్తున్నారు.చైనాలో తయారైన కార్లను భారతదేశంలో విక్రయం వాస్తవానికి చైనాలో పూర్తిగా తయారైన ఈ కారును భారతదేశానికి తీసుకురావడం..అలాగే కొన్ని లగ్జరీ వస్తువులపై పన్ను విధించడం వల్ల దీని ధర చాలా ఎక్కువగా ఉంది. టెస్లా ప్రస్తుతం చైనాలో తయారైన కార్లను భారతదేశంలో విక్రయిస్తోంది. అందువల్ల దిగుమతి సుంకం భారీ స్థాయిలో ఉంది.దీనిపై నెటిజన్లు తమదైన శైలిలో సెటైర్లు వేస్తున్నారు. ఓ నెటిజన్ మాట్లాడుతూ.మీరు భారతదేశంలో కొనుగోలు చేస్తే.. మీరు కంపెనీకి దాదాపు రూ.33 లక్షలు చెల్లిస్తే. ప్రభుత్వానికి రూ. 28 లక్షలు పన్నుగా చెల్లిస్తారు.ధర రెట్టింపు ఎందుకంటే.దిగుమతి సుంకం లేదా ఇతర పన్నుల కారణంగా ధర రెట్టింపు అయింది. రోడ్డు పన్ను, బీమా,మొదలైన వాటిని విడిగా వసూలు చేస్తారు.భారతదేశంలోఉత్పత్తినిలేదా కనీసం అసెంబ్లీని ప్రారంభించకపోతే.. అది విజయవంతం కాదని మరొక నెటిజన్ తెలిపారు. కాగా టెస్లా ప్రస్తుతం భారతదేశంలో ప్రస్తుతం తన ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేయడం లేదు. చైనాలో తయారైన కార్లను ఇండియాకు తీసుకువచ్చి విక్రయిస్తోంది. అటువంటి పరిస్థితిలో ఈ కారుపై చాలా పన్ను విధించబడుతుంది.అధిక దిగుమతి సుంకాలు చెల్లించాల్సిందే కంపెనీ దాని వెబ్సైట్లో ఈ కార్ల మీద ఫైనాన్సింగ్, నిలీ లేదా లీజు పథకం గురించి ఎటువంటి సమాచారాన్ని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. కస్టమర్ ఈ కారును సొంతం చేసుకోవాలనుకుంటే పూర్తి మొత్తం నగదు చెల్లించాలని కంపెనీ వెబ్ సైట్ ని బట్టి తెలుస్తోంది.అయితే భారతదేశం వంటి మధ్యతరగతి మార్కెట్లో.. వినియోగదారులు వాయిదాలలో కొనడానికి ఇష్టపడతారు. టెస్లా కంపెనీ నగదు ఎంపికతో మాత్రమే ప్రారంభించడం పరిమిత వ్యూహంగా పరిగణించబడుతుంది.

# తగ్గిన బంగారం ధరలు

**జూలై 16, గత కొన్ని రోజుల** నుంచి వరుసగా పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు రెండు రోజుల నుంచి తగ్గుముఖం పట్టాయి. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతల మధ్య పసిడి ధరల్లో మార్పులు చేర్పులు చోటు చేసుకుంటున్నాయి.బుధవారం బంగారం ధరలను పరిశీలిస్తే.. 24 క్యారెట్ల గ్రాము బంగారం ధర 49 రూపాయిలు తగ్గింది. ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.9,928 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ల గ్రాము బంగారం ధర 45 రూపాయిలు తగ్గి 9,100 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారెట్ల గ్రాము బంగారం ధర 37 రూపాయిలు తగ్గి రూ.7,446 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ. 4,900 తగ్గి రూ. 9,92,800 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారెట్ల బంగారం ధర రూ.4,500 తగ్గి రూ. 9,10,000 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారెట్ల బంగారం ధర రూ. 3,700 తగ్గి రూ. 7, 44,600 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను



పరిశీలించినట్లయితే 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,280 దగ్గర ట్రేడ్ అవుతోంది.అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. రూ.91,000 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ.74,460 గా నమోదైంది. విజయవాడ విషయానికి వస్తే.. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,280 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్ను కలిసిన భారత క్రికెట్ జట్లు



**జూలై16,లార్డ్స్ వేదికగా** ఇంగ్లండ్తో జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్లో భారత్ 22 పరుగుల తేడాతో ఓటమి పాలైన నేపథ్యంలో,మంగళ వారం టీమిండియా పురుషులు, మహిళా క్రికెట్ జట్లు బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్ ను కలవడం విశేషంగా మారింది. లండన్లోని క్లారెన్స్ హౌస్లో జరిగిన ఈ సమావేశం సౌహార్దపూర్వక వాతావరణంలో కొనసాగింది. ఇరుజట్ల సభ్యులతో పాటు కోచింగ్ స్టాఫ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజు కింగ్ చార్లెస్ మాట్లాడుతూ,

>>2

# బొమ్మరిల్లులో హాసిని పాత్రే నా కెరీర్ ను మలుపుతిప్పింది : జెనీలియా

**జూలై16,తెలుగు సినీ ప్రేక్షకుల** హృదయాల్లో బొమ్మరిల్లు సినిమాలోని హాసినిగా చిరస్థాయిగా నిలిచిపోయిన నటి జెనీలియా దేశ్‌ముఖ్. ఆమె అందం, అభినయం, ఆత్మీయత కలగలిసిన పాత్రల ద్వారా ఎంతో ప్రత్యేకమైన గుర్తింపు



తెచ్చుకున్న నటి. 2006లో విడుదలైన బొమ్మరిల్లు చిత్రం ఆమె కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచింది. అందులో ఆమె పోషించిన హాసిని పాత్ర తెలుగు ప్రేక్షకుల్లో ఇప్పటికీ మరిచిపోలేని ముద్ర వేసింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో జెనీలియా మాట్లాడుతూ, తెలుగు ప్రజలు నన్ను జెనీలియా గా కంటే హాసినిగానే గుర్తు పెట్టుకున్నారు. ఆ పాత్ర నా నటజీవితాన్ని మార్చింది" అని భావోద్వేగంగా చెప్పారు. సహజత్వంతోనూ, చలాకీతనంతోనూ ఆ పాత్రకు ప్రాణం పోసిన జెనీలియాను, ఆ పాత్రకు బదులుగా ఇంకెవ్వరినీ ఊహించలేమనే స్థాయికి తీసుకెళ్లింది. స్వల్ప విరామం బొమ్మరిల్లు తర్వాత జెనీలియా నటనకు మంచి గుర్తింపు రావడంతో, వరుస అవకాశాలు వచ్చాయి. ఆమె ధీ, మిస్టర్ మేధావి, సంతోష్ సుబ్రమణ్యం, రెడీ, ఆరెంజ్ వంటి చిత్రాల్లో నటించి తన నటనా ప్రతిభను చాటుకున్నారు. ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్‌చరణ్ వంటి స్టార్ హీరోలతో కలిసి పనిచేసిన ఆమె, వారు ఇప్పుడు పెద్ద స్థాయికి చేరుకోవడం గర్వంగా ఉందని తెలిపారు. ఆమె కెరీర్ ఉచ్ఛస్థితిలో ఉన్నప్పుడు బాలీవుడ్ నటుడు రితేష్ దేశ్‌ముఖ్ను ప్రేమవివాహం చేసుకుని సినిమాలకు స్వల్ప విరామం ఇచ్చారు. వివాహం అనంతరం రియాన్, రాహుల్ అనే ఇద్దరు కుమారుల తల్లి అయిన జెనీలియా, కుటుంబానికి పూర్తి ప్రాధాన్యంఇచ్చారు. బొమ్మరిల్లుతర్వాత జెనీలియా నటనకు మంచి గుర్తింపు రావడంతో, వరుస అవకాశాలు వచ్చాయి. ఆమెధీ, మిస్టర్‌మేధావి, సంతోష్ సుబ్రమణ్యం, రెడీ, ఆరెంజ్ వంటి చిత్రాల్లో నటించి తన నటనా ప్రతిభను చాటుకున్నారు. ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్‌చరణ్ వంటి స్టార్ హీరోలతో కలిసి పనిచేసిన ఆమె, వారు ఇప్పుడు పెద్ద స్థాయికి చేరుకోవడం గర్వంగా ఉందని తెలిపారు. బొమ్మరిల్లులో హాసిని పాత్రేనాకెరీర్ ను మలుపుతిప్పింది బొమ్మరిల్లులో హాసిని పాత్రే నా కెరీర్ ను మలుపుతిప్పింది జెనీలియా మరోసారి సినిమాల్లోకి వస్తున్న ఆనందాన్ని ఆమె కెరీర్ ఉచ్ఛస్థితిలో ఉన్నప్పుడు బాలీవుడ్ నటుడు రితేష్ దేశ్‌ముఖ్ను ప్రేమ వివాహం చేసుకుని సినిమాలకు స్వల్ప విరామం ఇచ్చారు. వివాహం అనంతరం రియాన్, రాహుల్ అనే ఇద్దరు కుమారుల తల్లి అయిన జెనీలియా, కుటుంబానికి పూర్తి ప్రాధాన్యం ఇచ్చారు. పిల్లలే తనలోకం అయిపోయారు. ఇప్పుడు ఆమె మళ్లీ నటనపై దృష్టి పెట్టారు. 13 ఏళ్ల విరామం అనంతరం కన్నడ చిత్రం జూనియర్ ద్వారా రీఎంట్రీ ఇస్తున్నారు. ఈ చిత్రం ఈ నెల 18న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఆమె మీడియా సమావేశాల్లో పాల్గొంటూ, తన అనుభవాలను పంచుకుంటూ, మరోసారి సినిమాల్లోకి వస్తున్న ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఇంకా తెలుగులోనూ చిన్న పాత్ర అయినా ప్రయోగాత్మకంగా ఉంటే చేయాలనుందని ఆమె ఆసక్తి వ్యక్తం చేశారు. ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మరణంపై ఆమె దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆయన నటన చూసి నేర్చుకున్నాను. ఆయన నుండి చాలా విషయాలు గ్రహించాను" అని భావోద్వేగంగా గుర్తు చేసుకున్నారు.

# పాపకు జన్మనిచ్చిన బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ



**జూలై16,బాలీవుడ్ లో మరో స్టార్** జంట తల్లిదండ్రులుగా మారారు. జులై 15, 2025న ప్రముఖ నటి కియారా అడ్వాణీ, ముంబయిలోని హెచ్‌ఎన్ రిలయన్స్ హాస్పిటల్‌లో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు వెల్లడించారు. ఈ హర్షదాయకమైన వార్తను కియారాసిద్ధార్థ్ జంట ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రపంచానికి పంచుకున్నారు. మా హృదయాలు నిండిపోయాయి, మా ప్రపంచం శాశ్వతంగా మారిపోయింది. మాకు ఆడబిడ్డ పుట్టింది" అంటూ ప్రేమతో రాసుకొచ్చారు. ఈ జంట ప్రేమకథ మొదలైనది షేర్షా సినిమా సెట్స్‌లో. ఈ చిత్రంలో కియారా డింపుల్ చీమాగా, సిద్ధార్థ్ విక్రమ్ బత్రాగా నటించారు. ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ, ఆఫ్ స్క్రీన్ ప్రేమగా మారింది. 2023లో రాజస్థాన్‌లోని సూర్యగఢ్ ప్యాలెస్ లో ఘనంగా వివాహం జరిగింది. 2025 ఫిబ్రవరిలో బేబీ షూస్ ఫొటోతో తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు ఆ బిడ్డ ఈ ప్రపంచంలో అడుగుపెట్టింది. ఆశించిన విజయాన్ని కియారా తెలుగు చిత్రాలలో కూడా ప్రత్యేక గుర్తింపు పొందిన నటి. 2018లో మహేష్‌బాబుతో చేసిన భరత్ అనే నేను సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. ఆమె నటనకు మంచి అభినందనలు లభించాయి. కానీ ఆ తర్వాతి వినయ విధేయ రామ (2019), గేమ్ ఛేంజర్ (2024) వంటి సినిమాలు ఆశించిన విజయాన్ని సాధించకపోవడంతో, తెలుగులో అవకాశాలు తగ్గిపోయాయి. ఇదిలా ఉండగా, బాలీవుడ్‌లో మాత్రం కియారా కెరీర్ దూసుకుపోతోంది. కబీర్ సింగ్, భూల్ భులయ్యా 2, జుగ్ జుగ్ జీయో వంటి చిత్రాలతో ఆమె స్టార్ హోదాను పటిష్టం చేసుకుంది. ప్రస్తుతం కియారా, హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌తో కలిసి వార్ 2 లో నటిస్తోంది. ఈ చిత్రం 2025 ఆగస్టు 14న విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్‌లో కియారా బికినీ సీన్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. కేవలం కొన్ని సెకన్లలోనే ఆమె అందం, ఆకర్షణ ప్రేక్షకులను ఆకట్టుకుంది. సోషల్ మీడియా సిద్ధార్థ్ మల్హోత్రా కూడా వరుసగా ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఆయన ప్రస్తుతం పరమ్ సుందరి చిత్రంలో జాన్వీ కపూర్ సరసన, అలాగే వివాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్ అనే యాక్షన్ సినిమాలో నటిస్తున్నారు. ఈ జంట తమ వ్యక్తిగత జీవితాన్ని చాలావరకు ప్రైవేట్‌గా ఉంచుతూ, ముఖ్యమైన విషయాలు మాత్రమే సోషల్ మీడియా ద్వారా పంచుకుంటున్నారు. 2025 మేలో మెట్ గాలా లో గర్భవతిగా పాల్గొన్న కియారా, డిజైనర్ గౌరవ్ గుప్తా డిజైన్ చేసిన డ్రెస్‌లో మెరిసిపోయింది. ఇప్పుడు పాప పుట్టిన నేపథ్యంలో బాలీవుడ్, సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షల వర్షం కురుస్తోంది. సినీ ప్రముఖులు, అభిమానులు వారిద్దరికీ ఆనందంతో శుభాభినందనలు తెలుపుతున్నారు.

# వాషింగ్టన్ సుందర్ వల్లే టీమిండియా ఓడిపోయింది?



**జూలై16,లార్డ్స్ వేదికగా** జరిగిన మూడవ టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఇంగ్లండ్ చేతిలో ఓటమి పాలైంది. ఈ పరాజయానికి ప్రధాన కారణం భారత టాప్ ఆర్డర్ వైఫల్యమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్న తరుణంలో, ఇంగ్లండ్ స్టార్ క్రికెటర్ జోస్ బట్లర్ మాత్రం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత ఆటగాడు వాషింగ్టన్ సుందర్ చేసిన ధీమా వ్యాఖ్యలే ఈ పరాజయానికి మూలకారణమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మ్యాచ్ ఐదు టెస్టుల అండర్సన్‌సచిన్ ట్రోఫీలో భాగంగా జరిగింది. ఈ గేమ్ ముగిసే సరికి ఇంగ్లండ్ సిరీస్‌లో 21 ఆధిక్యం పొందింది. ఉత్తేజపరిచినట్లు నాలుగో రోజు ఆట ముగిసిన అనంతరం స్కై స్పోర్ట్స్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వాషింగ్టన్ సుందర్, భారత్ ఐదో రోజు లంచ్ సమయానికి లక్ష్యాన్ని ఛేదిస్తుందని ధీమాగా ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు ఇంగ్లండ్ జట్టును ఉత్తేజపరిచినట్లు బట్లర్ తెలిపాడు. వాషింగ్టన్ సుందర్ చేసిన కామెంట్స్, ఆఖరి రోజు ఆటలో ఇంగ్లండ్ ఆటగాళ్ల ను ప్రేరేపించాయి. ఎలాగైనా మ్యాచ్ గెలవాలనే కసిని కలిగించాయి. వాషింగ్టన్ సుందర్ కామెంట్స్ గురించి విన్న తర్వాత నిజంగా అతను అలా అన్నాడా? అనిపించింది. భారత్ విజయం సాధిస్తుంది. మేం 21తో ఆధిక్యం సాధిస్తామని ఎంతో నమ్మకంతో సుందర్ అనడం వీడియోలో కనిపించింది. బహుషా అతను పొరబాటున ఈ వ్యాఖ్యలు చేశాడేమోనని అనుకున్నా. డ్రెస్సింగ్ రూమ్ గెలవాలని ఆశిస్తున్నానని చెప్పబోయి గెలుస్తామని తప్పుగా పలికాడని భావించా. అయితే ఈ వీడియోను ఎవరో ఒకరు డ్రెస్సింగ్ రూమ్‌లో చూపించి ఉంటారు. ఈ రోజుల్లో ఏది మిస్సవ్వరు కదా? ఐదో రోజు ఆట ప్రారంభానికి ముందు ఏం మాట్లాడకుండా ఇంగ్లండ్ ఆటగాళ్లందరికి ఈ వీడియో ప్లే చేసి చూపించి ఉంటారు. వాషింగ్టన్ సుందర్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో డ్రెస్సింగ్ రూమ్ బాల్కానీ నుంచి మెక్‌కలమ్ ఎక్కువగా మాట్లాడింది ఇతనే, మన సత్తా ఏంటో చూపించండ్హిఅని సైగలు చేశాడు. ఓటమి తర్వాత తన వ్యాఖ్యల పట్ల వాషింగ్టన్ సుందర్ పశ్చాతాపానికి గురై ఉంటాడుఅని జోస్ బట్లర్ చెప్పుకొచ్చాడు.

# ఏఐ జెమిని ప్యాక్ ఉచితమని గూగుల్ కీలక ప్రకటన



**జూలై16,ఈ డిజిటల్ యుగంలో** చదువు అంటే కేవలం పుస్తకాలు చదవడం మాత్రమే కాదు స్మార్ట్‌గా నేర్చుకోవడం, టెక్నాలజీని ఉపయోగించడం కూడా చాలా కీలకం. మీరు ప్రాజెక్టులు తయారు చేస్తున్నా సమయాల్లో, గూగుల్ ప్రకటించిన జెమిని ప్రీమియం ఆఫర్ విద్యార్థులకు ఓ వరం లాంటిదే! ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు విద్యలో ఓ భాగంగా మారిపోయింది. ఇదే సందర్భంలో, గూగుల్ ఇప్పుడు భారతదేశ విద్యార్థుల కోసం ఒక శ్రేష్ఠమైన ఆఫర్ ప్రకటించింది. ఉచితంగా ఏడాది పాటు పొందే అవకాశం ఇది చిన్న ఆఫర్ కాదు. మీరు ఒక విద్యార్థి అయితే, మీకు గూగుల్ నుంచి రూ. 19,500 విలువ చేసే జెమినై ప్రీమియం ప్యాకేజీను ఉచితంగా ఏడాది పాటు పొందే అవకాశం ఉంది. ఇది ప్రియులకే కాదు, రోజూ గూగుల్ యాప్స్ వాడే ప్రతి విద్యార్థికి సూపర్ గిఫ్ట్ అన్న మాట. దీనివల్ల విద్యార్థులు అధునాతన మల్టీమోడల్ జెమినై మోడల్స్, 3 టెక్స్‌టువీడియో జనరేటర్ మరియు మరిన్ని టూల్స్ ఉపయోగించవచ్చు. మోడల్ ఆధారంగా పనిచేసే నూతన చాట్ బోట్, ఇప్పుడు విద్యార్థులకు వ్రాతపరమైన సహాయాన్ని మరింత బలంగా అందిస్తోంది. ఎస్సేలు, ప్రాజెక్ట్ రిపోర్టులు, లేదా రీసెర్చ్ పేపర్స్ ఏదైనా కావచ్చు కొంత సూచన ఇస్తే, మిగతా పని దీని మీదే వదిలేయవచ్చు. అంతే కాదు, వంటి టూల్స్ ద్వారా విద్యార్థులు తమ శోధన ప్రక్రియను వేగవంతం చేయగలుగుతున్నారు. ఏఐ జెమిని ప్యాక్ ఉచితమని గూగుల్ కీలక ప్రకటన క్లాస్ ప్రెజెంటేషన్‌లను సూపర్ క్రియేటివ్‌గా చేయవచ్చు పాఠ్యపుస్తకాలు, నోట్‌లు, డాక్యుమెంట్లను అర్థం చేసుకొని, కీలకమైన సమాచారం తెస్తుంది. ఇక జ్ఞు 3 విషయానికి వస్తే ఇది విద్యార్థుల కల్పనలకు ప్రాణం పోస్తోంది. మీరు టైప్ చేసిన చిన్న టెక్స్ ప్రాంప్ట్ ఆధారంగా, ఫోటో రియలిస్టిక్ వీడియోలను సృష్టిస్తుంది. కేవలం 8 సెకన్ల నిడివి కలిగిన వీడియో మాత్రమే కాకుండా, అందులో క్యారెక్టర్లు మాట్లాడే విధంగా సన్నివేశాలు, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, సౌండ్ ఎఫెక్ట్స్ కూడా జోడించవచ్చు. ఫిలిం స్టూడియో అవసరం లేకుండా, క్లాస్ ప్రెజెంటేషన్‌లను సూపర్ క్రియేటివ్‌గా మార్చేయొచ్చు. టూల్స్ వినియోగాన్ని మరింత వేగవంతం టూల్స్ వినియోగాన్ని మరింత వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇది సాధారణ చిత్రాలను, మీ సూచనల ఆధారంగా వీడియోలుగా మారుస్తుంది. ఒక బొమ్మ చూసి, దానికి కథ చెప్పాలంటే ఒక మంచి సాధనం. దీంతో పాటు, వీడియో ప్రాజెక్ట్స్‌ను మరింత ప్రొఫెషనల్‌గా డిజైన్ చేయాలనుకునే విద్యార్థుల కోసం అనే ప్రత్యేక ఫిల్మ్‌మేకింగ్ టూల్ కూడా అందుబాటులో ఉంది. స్క్రిప్ట్ నుంచి వీడియో ఫినిషింగ్ వరకూ ఈ టూల్ అన్నింటికీ తోడ్పడుతుంది. యాప్‌లు కూడా ఇప్పుడు శక్తితో పని చేస్తున్నాయి. వంటి యాప్‌ల్లో జెమినై సహాయంతో మెయిల్ లేఖనం, టేబుల్ విశ్లేషణ, కంటెంట్ తయారీ.

# బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్‌ను కలిసిన భారత క్రికెట్ జట్లు

>> మీ మూడో టెస్ట్ మ్యాచ్‌లోని హైలైట్స్ చూశాను. మీరు విజయం కోల్పోయిన తీరు చూస్తే అసాధారణంగా అనిపించింది. ఐదో రోజు ఉదయం ఎనిమిది వికెట్లు కేవలం 22 పరుగుల తేడాతో కోల్పోవడం బాధాకరం. అయినప్పటికీ, మ్యాచ్ చివరి వరకు పోరాడటం అభినందనీయం," అని తెలిపారు. తదుపరి రెండు టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ, బ్రిటన్ రాజును కలవడం ఒక అద్భుతమైన అనుభవం. ఆయన ఎంతో ఆత్మీయంగా మాట్లాడారు. మూడో టెస్ట్ గురించి ఎంతో ఆసక్తితో అడిగారు. మా జట్టులోని ఆటగాళ్లను ప్రోత్సహించారు. ఇది మా అందరికీ గర్వకారణం," అని చెప్పాడు. అలాగే, తదుపరి రెండు టెస్టుల్లో గెలుపుపై ధీమా వ్యక్తం చేశాడు. మహిళా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా రాజును కలిసినందుకు ఆనందం వ్యక్తం చేశారు. కింగ్ చార్లెస్ భారత క్రికెట్ పట్ల ఎంతో అవగాహన కలిగి ఉన్నారు. మహిళా క్రికెట్ గురించి కూడా ఆసక్తిగా అడిగారు," అని చెప్పారు. ఆటగాళ్లను ప్రోత్సహిస్తూ ఈ భేటీలో టీమిండియా ఆటగాళ్ల బ్రిటన్ సంస్కృతి, రాయల్ ఫ్యామిలీ గురించి వివరాలు తెలుసుకున్నారు. దీనివల్ల జట్టులోని ఆటగాళ్లకు అరుదైన అనుభవం లభించిందని బీసీసీఐ తెలిపింది. కింగ్ చార్లెస్ ఇటీవల స్పోర్ట్స్ పట్ల చూపిస్తున్న ఆసక్తికి ఇది నిదర్శనం. క్రికెట్, ఫుట్‌బాల్, టెన్నిస్ వంటి ఆటలను ఆయన తరచూ గమనిస్తున్నారు. టీమిండియా తో మైత్రీపూర్వకంగా మాట్లాడిన ఆయన, ఆటగాళ్లను ప్రోత్సహిస్తూ వారిలో నూతన ఉత్సాహం నింపారు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో ప్రస్తుతానికి ఇంగ్లండ్ 21 ఆధిక్యంలో ఉంది. నాలుగో టెస్ట్ మ్యాచ్ జూలై 23న మాంచెస్టర్‌లో ప్రారంభం కానుంది. లార్డ్స్ లో ఎదురైన ఓటమి నుండి కోలుకొని, టెస్టు సిరీస్‌ను సమం చేయాలన్న లక్ష్యంతో టీమిండియా సిద్ధమవుతోంది.

# ఇండోనేషియా తర్వాత భారత్‌పై ట్రంప్ అమెరికా కన్ను!

**జూలై16,అమెరికా అధ్యక్షుడు** డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఇండోనేషియాతో 19 శాతం టారిఫ్‌తో కూడిన భారీ ట్రేడ్ ఒప్పందాన్ని ప్రకటించిన అనంతరం, ఇప్పుడు భారత్‌తో కూడిన ట్రేడ్ ఒప్పందంపై మీడియాతో ఇలా స్పందించారు. "ఇండియా కూడా అదే దిశగా ముందుకు వెళ్తోంది" అని ఆయన తెలిపిన వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో ఆసక్తిని కలిగిస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్ ప్రకటన ప్రకారం, ఇండోనేషియా గూడ్స్‌పై అమెరికా 19 టారిఫ్ వసూలు చేయనుంది. మరోవైపు, అమెరికా ఎగుమతులపై ఇండోనేషియా తగ్గింపులు కల్పించనుంది. ఈ ఒప్పందంలో భాగంగా ఇండోనేషియా అమెరికా నుంచి భారీ స్థాయిలో కొనుగోళ్ళు చేయబోతోంది. ఇందులో ప్రధానంగా 50 బోయింగ్ విమానాల కొనుగోలు చేయననుంది, ఇది విమానయాన రంగానికి సంబంధించి అత్యంత విలువైన డీల్‌గా మారింది. అంతేకాకుండా, 15 బిలియన్ డాలర్ల విలువ గల ఇంధన ఉత్పత్తులను కూడా ఇండోనేషియా దిగుమతి చేసుకుంటోంది. అదనంగా మరో 4.5 బిలియన్ విలువైన వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుకీ ఇండోనేషియా అంగీకరించింది. ఈ మొత్తం ఒప్పందం ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలకు బలాన్ని చేకూర్చేలా ఉంది. డొనాల్డ్ ట్రంప్ ప్రకటన ప్రకారం, ఇండోనేషియా గూడ్స్‌పై అమెరికా 19 టారిఫ్ వసూలు చేయనుంది. మరోవైపు, అమెరికా ఎగుమతులపై ఇండోనేషియా తగ్గింపులు కల్పించనుంది. ఈ ఒప్పందంలో భాగంగా ఇండోనేషియా అమెరికా నుంచి భారీ స్థాయిలో కొనుగోళ్ళు చేయబోతోంది. ఇందులో ప్రధానంగా 50 బోయింగ్ విమానాల కొనుగోలు చేయననుంది, ఇది విమానయాన రంగానికి సంబంధించి అత్యంత విలువైన డీల్‌గా మారింది. అమెరికాకు గణనీయమైన ఎగుమతి ఆదాయం వచ్చే అవకాశం అంతేకాకుండా, 15 బిలియన్ డాలర్ల విలువ గల ఇంధన ఉత్పత్తులను కూడా ఇండోనేషియా దిగుమతి చేసుకుంటోంది. అదనంగా మరో 4.5 బిలియన్ విలువైన వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుకీ ఇండోనేషియా అంగీకరించింది. అని ఆయన స్పష్టం చేశారు. అయితే భారత్‌తో ప్రస్తుతం ట్రేడ్ ఒప్పందం ఇంకా పూర్తిగా స్పష్టత పొందలేదు.

# జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై ప్రధానికి లేఖ రాసిన ఖర్గే, రాహుల్

**జూలై16,జమ్మూ కాశ్మీర్‌కు 2019**లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా ను రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ నేతలు మల్లికార్జున ఖర్గే , రాహుల్ గాంధీ సంయుక్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఓ లేఖ రాసారు. ఈ లేఖలో వారు జమ్మూ కాశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై ప్రధానికి లేఖ రాసిన ఖర్గే, రాహుల్ జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై ప్రధానికి లేఖ రాసిన ఖర్గే, రాహుల్ రాబోయే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో చట్టాన్ని తయారు చేయాలని కోరుతూ ప్రధాని మోదీకి ఇవాళ ప్రతిపక్ష నేతలు మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ సంయుక్తంగా లేఖ రాశారు. రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో లడాక్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని కలపాలని కోరుతూ చట్టాన్ని చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత అయిదేళ్లుగా జమ్మూకశ్మీర్ ప్రజలు రాష్ట్ర హోదాను కోరారని రాహుల్, ఖర్గేలు తమ లేఖలో తెలిపారు. తమ డిమాండ్ చట్టపరమైందని, రాజ్యాంగ.. ప్రజాస్వామ్య



హక్కుల పరిధిలో ఉందన్నారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్ర హోదా ఇచ్చారని, విభజనచేపట్టి పూర్తి స్థాయి రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చారని ఖర్గే ఆరోపించారు. కశ్మీర్‌కు మళ్లీ రాష్ట్ర హోదా ఇస్తామని గతంలో పలుమార్లు చెప్పినట్లు మోదీ గురించి కాంగ్రెస్ నేతలు వెల్లడించారు. గతంలో ఆర్టికల్ 370 గురించి కూడా పార్లమెంట్‌లో మాట్లాడుతూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను ఇవ్వనున్నట్లు ప్రధాని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.

# మస్తీస్ (ఆహా) మూవీ రివ్యూ


**జూలై16,హైదరాబాద్ నగరాన్ని** నేపథ్యంగా తీసుకొని, ఆధునిక జీవనశైలి, ప్రేమ, నమ్మకం, వ్యామోహం, డబ్బు వంటి అంశాల చుట్టూ నడిచే సినిమా మస్తీస్ తాజాగా నేడు, 2025న ఆహా ఓటీటీ వేదికగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటగా 2020లో ఇదే పేరుతో వెబ్ సిరీస్‌గా వచ్చిన ఈ కథను, నిర్మాత క్రిష్ సినిమాగా మలచి, ఆసక్తికర కథనంతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కథ ప్రధాన పాత్ర ప్రణవ్ (నవదీప్), అతను హైదరాబాద్‌లో ఒక యాడ్ ఏజెన్సీతో పాటు పబ్‌ను నిర్వహిస్తుంటాడు. అతని భార్య గౌరీ (బిందు మాధవి), ఒసంపన్న కుటుంబానికి చెందినవారిగా, ఆయనను నిజమైన ప్రేమతో ఆదరిస్తుంటుంది. కానీ ప్రణవ్ తన వైఫల్యాల్ని, లోపాలను దాచేందుకు అనైతిక సంబంధాలలో మునిగిపోతుంటాడు. అతను పబ్‌లో పనిచేసే లేఖ (చాందినీ చౌదరి)తో ఎఫైర్‌లో ఉంటాడు, అయితే ఆమె డబ్బు, విలాస జీవితం కోరుకుంటూ ఉంటుంది, అదే పబ్‌లోని ప్రేమికుడు ఆనంద్ (రాజా చేంబోలు)ను నిరక్ష్యంగా వదిలేస్తుంది. ఇక, అదే పబ్‌లో సంగీత బృందం నడిపించే తానియా (హెబ్బా పటేల్) కూడా డబ్బు కోసం తమ బ్యాండ్ మిత్రులతో




ప్రయోజనం పొందుతుంది. విశ్లేషణ మస్తీస్ కథ నిదానంగా పారంభమవుతుంది. కానీ పాత్రల మధ్య ఉత్కంఠ, సంబంధాల్లో ఉన్న భావోద్వేగాలు చూపించారు. పాత్రల పరిణామాన్ని దర్శకుడు అజయ్ భుయాన్ సమర్థంగా హ్యాండిల్ చేశారు. సిటీ లైఫ్ లో ప్రేమ, శారీరక సంబంధాలు, వ్యామోహం వంటివి ఎలా మానవ సంబంధాల్ని పాడుచేస్తాయో స్పష్టంగా చూపారు. కథ ఎక్కువగా ఒకే చోట-పబ్-లో జరిగేలా ఉన్నప్పటికీ, ప్రేక్షకులకు అసలు బోర్ కొట్టకుండా రూపొందించారు.

# భార్య భర్తల చిన్న గొడవ.ఇద్దరి ప్రాణం బలి

**జూలై16, పెద్దపల్లి జిల్లా** సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లి గ్రామంలో చోటుచేసుకున్న దారుణ ఘటన స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. భార్య భర్తల కలహం కారణంగా ప్రారంభమైన ఓ వివాదం చివరకు రక్తపాతానికి దారితీసింది. ఈ సంఘటనలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా, ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. కొంతకాలంగా వివాదాల్లో ఉన్న దంపతులు సుగ్లాంపల్లి గ్రామానికి చెందిన ఓ భార్యాభర్తల మధ్య కొంతకాలంగా విభేదాలు ఉన్నాయి. ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు గ్రామంలో పెద్దమనుషులు, బంధువుల సమక్షంలో పంచాయితీ ఏర్పాటు చేశారు. అయితే, పంచాయితీ జరుగుతుండగానే పరిస్థితి అదుపు తప్పింది. పంచాయితీ ముదిరి ఘర్షణకు దారి పంచాయితీలో వాదనలు తారాస్థాయికి చేరడంతో భర్త తరపు బంధువులు ఆవేశంతో భార్య తరపు బంధువులపై కత్తులతో దాడి కి పాల్పడ్డారు. సామాజికంగా పరిష్కారాన్ని ఆశించిన పంచాయితీ క్షణాల్లో రక్తరంజితంగా మారింది. ఇద్దరు మృతి, ఇద్దరికీ తీవ్ర గాయాలు ఈ ఘటనలో గాండ్ల గణేశ్, మోటం మల్లేశ్ అనే



ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామంలో విషాద ఛాయలు ఈ ఘటనతో సుగ్లాంపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భార్యాభర్తల మధ్య చిన్నపాటి గొడవ పెద్దదై, చివరికి ఇద్దరి ప్రాణాలను బలితీసుకోవడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# తూర్పు ముఖ ద్వారమునా

**జూలై16,తూర్పు ముఖ ద్వారం** ఉన్న ఇల్లు ఇది. వాస్తు ప్రకారం చాలా మంది ఈస్ట్ ఫేసింగ్ ఇంట్లోనే ఉంటారు. అయినప్పటికీ కొంతమంది చాలా సమస్యలతో బాధపడుతూ ఉంటారు. దీనికి కారణమేమై ఉంటుంది? వాస్తు పరంగా ప్రథమ ప్రాధాన్యం గల గృహం తూర్పు ముఖ ద్వార గృహమే. అందులో సందేహం ఏమీ లేదు. అలాగని వాళ్లకి సమస్యలు, కష్టాలేమీ రావని అనుకోవద్దు. వాస్తు ప్రకారం తూర్పు ముఖద్వారం ఎందుకు ప్రథమ ప్రాధాన్యతలో ఉందంటే మనకి ఉదయంపూట ఎండ ఆరోగ్య రీత్యా చాలా అవసరం. ఒక తూర్పు ముఖ ద్వారం ఉన్న ఇండిపెండెంట్ హౌస్లోకి ఉదయంపూట ఎండనేరుగా వచ్చేస్తుంది. ఈ సహజ క్రియ అత్యంత ఆరోగ్యవంతమైనది, శుభదాయకం, లక్ష్మీప్రదం. ఇండిపెండెంట్ హౌస్ కాకుండా, అపార్ట్మెంట్స్ లో ఒక ఫ్లాట్ తీసుకున్నప్పుడు వెస్ట్ ఫేసింగ్ ఫ్లాట్ అంటే పశ్చిమ ముఖద్వారం ఉన్న ఫ్లాట్ని తీసుకుంటేనే మనకు తూర్పు వైపు నుండి ఉదయంపూట ఎండ ఇంట్లోకి వస్తుంది. అలా కాకుండా తూర్పు ముఖ ద్వారం ఉన్న ఫ్లాట్ని తీసుకున్నట్లయితే దానికి ఎదురుగా పశ్చిమ ముఖ ద్వారం ఉన్న ఫ్లాట్ ఉంటుంది. (అంటే.. కారిడార్ మధ్యలో ఉండి తూర్పు, పశ్చిమ ముఖద్వారాలతో ఇరువైపులా ఫ్లాట్స్ కడుతూ ఉంటారు). అందులో తూర్పు ముఖ ద్వారం ఉన్న ఫ్లాట్ తీసుకుంటే దానికి తూర్పున, పశ్చిమ ముఖ ద్వారం ఉన్న ఫ్లాట్ ఉంటుంది. కాబట్టి ముఖద్వారం తూర్పు అయినప్పటికీ, తూర్పు నుండి ఉదయంపూట ఎండ వచ్చే అవకాశం ఉండదు. వీళ్లకి సాయంత్రంపూట మరోవైపు నుండి తీక్షణమైన ఎండ వస్తుంది. పాత కాలంలో ఈ అపార్ట్మెంట్ కల్చర్స్ లేవు. అప్పటి వాస్తుకి తూర్పు ముఖ ద్వారమే సరైనదని అనుకోవచ్చు. నిజానికి వాస్తు విషయంలో తూర్పు ముఖ ద్వారాలకు/తూర్పు దిక్కుకు ఎందుకు ప్రాధాన్యం ఇంత ఇచ్చారో తెలుసుకుందాం..కొన్ని కొన్ని ముఖ ద్వారాలు కొంత మందికి బాగా పనికి వస్తాయి. దక్షిణ ముఖద్వారం పనికొచ్చేవాళ్లు కొంతమంది ఉంటారు. ఉత్తర ముఖద్వారం పనికొచ్చేవాళ్లు కొంతమంది ఉంటారు. పశ్చిమ ముఖద్వారం పనికొచ్చేవాళ్లు కొంతమంది ఉంటారు. వాళ్లు తూర్పు ముఖ ద్వార గృహంలో ఉంటే, వాళ్లకి ఆ తూర్పు ముఖ ద్వార గృహం పెద్దగా హాని చేయదు. ఆ తూర్పు ముఖ ద్వారం ఇంటివాస్తు మామూలుగా బాగున్నప్పటికీ ఏ ముఖద్వారం యోగం వున్నవాళ్లకైనా ఫలితాలు బాగానే ఉంటాయి. చాలావరకు అనుకూల ఫలితాలు ఉంటాయి. ప్రతికూల ఫలితాలు తక్కువగా ఉంటాయి. కొంతమందికి తూర్పు ముఖద్వారం యోగించే పరిస్థితి ఉంటుంది. అటువంటి వాళ్లకి తూర్పు ముఖద్వార యోగం అద్భుతంగా పని చేస్తుంది. కానీ ఉత్తర ముఖద్వార గృహం పనికొచ్చేవాళ్లు దక్షిణ ముఖద్వారంలో ఉంటే మాత్రం ఫలితాలు విరుద్ధంగా ఉండొచ్చు. దక్షిణ ముఖ ద్వారం బాగా పనికొచ్చేవాళ్లు ఉత్తర ముఖద్వారంలో ఉంటే వాళ్లకి గొప్పగా యోగించదు. కానీ తూర్పు ముఖ ద్వార గృహం కూడా వాళ్లకి బాగానే ఉంటుంది. నాలుగు దిక్కుల్లో కూడా తూర్పు దిక్కుని జ్ఞానానికి ప్రతీకగా పేర్కొంటారు. జ్ఞానానికి, పాండిత్యానికి, మంత్రాంగానికి, వైదిక కర్మలకు, విశేషించి కీర్తి ప్రతిష్టలకు సహకరించటం ఈ దిక్కు ప్రత్యేకత. పైన చెప్పిన వాటినే వృత్తిగా పెట్టుకున్న వాళ్లకు ప్రధానంగా జ్ఞానం, వేదం, వైరాగ్యం, వేదాంతం మొదలైనవన్నీ కావాలి. ఒక అర్చన చేయడం కానీ ఇతరులకు జ్ఞానాన్ని బోధించడం కానీ, మంత్రాంగం నెరపటం కానీ, గొప్ప గొప్ప రాజులకి, వ్యాపారస్తులకు, వ్యక్తిగత సలహాలను ఇవ్వటంలో కానీ.. యుద్ధ, వ్యాపార తంత్రాలలో దేశానికి పనికి వచ్చే సలహాలు ఇవ్వటం కానీ.. ఇదంతా కూడా జ్ఞానంతో కూడిన వ్యవహారం.



అందుకు సంబంధించిన జ్ఞాన సముపార్జన చేయాలని సంకల్పించుకున్న వాళ్లకి తూర్పు ముఖ ద్వార గృహం అద్భుతంగా పనికొస్తుంది. నిజమే! అలాగని ఆ ఇంట్లో సమస్యలు ఏవీ రావని మాత్రం అనుకోకూడదు. సమస్యలు వస్తాయి. కానీ ఆ సమస్యలను కూడా ఎదుర్కోగలిగే శక్తి సామర్థ్యాలు కూడా వీళ్లు కలిగే వుండే తీరుగా ఆ గృహం వీళ్లకి సహకరిస్తుంది. తూర్పు ముఖం ద్వార గృహాల ప్రత్యేకత అదే.!